

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 7 నవంబర్ 2025 | 16 పేజీలు

వరంగల్ బ్యూరో నవంబర్ 6 ప్రభాతవార్త: ప్రతీ సంవత్సరం వర్షాకాలం వస్తుందంటే గ్రేటర్ వరంగల్ మహానగర ప్రజలు బేంబేలెత్తి పోతున్నారు. చిన్న చిన్న వర్షాలకే త్రినగరిలోని కాలనీలు జలమయం కావడంతో జనజీవనం స్థంభించి పోతోంది. వరదలో మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజల కష్టాలు చీకట్లోనో మగ్గి పోతున్నాయి. ఎవరో చేసిన తప్పిదాలకు సామాన్య ప్రజానీకం మూల్యం చెల్లించాల్సి వస్తోంది. నగరం ముంపు తీరేదెప్పుడు జనజీవనం సాఫీగా కొనసాగేదెప్పుడు. ప్రతీ యేడు భయం గుప్పిట్లో బతుకుతున్న ప్రజాకొత్తగా ఇబ్బంధులు ఎదురుకుంటూనే ఉన్నారు. పుష్కర కాలంగా వరదలను భరిస్తూనే అన్నిరకాలుగా నష్ట పోతూనే ఉన్నారు.సమస్య ఝటిలమేఇటీవల కురిసిన వరదలకు గ్రేటర్ వరంగల్ మహానగరం మునిగిపోయి ఝటిల సమస్యగా మారింది.

2లో

# ఈ పాపం ఎవరిది

- గ్రేటర్లో పెరుగుతున్న ముంపు ప్రాంతాలు
- చిన్న వర్షాలకే మునుగుతున్న కాలనీలు
- హద్దుమీరి నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు
- బల్దియా రాజకీయ నేతలు పాత్ర దారులే
- రియల్ ఎస్టేట్, కబ్జాదారులు సూత్రాధారులే
- తలనొప్పిగా మారిన గ్రేటర్ వరంగల్ జనజీవనం
- తలలు పట్టుకుంటున్న ప్రభుత్వం యంత్రాంగం

ముంపు ముప్పుతో తిప్పలు

వరదలకు వణుకుతున్న మహా నగరం









2లో

## కుంగిన రోడ్డు... నిలిచిన బస్సుల రాకపోకలు

### ఇబ్బందుల్లో గ్రామాల ప్రజలు

### అధికారులు పట్టించుకోవాలని ప్రజల వేడుకోలు

చిల్పూర్, నవంబరు 6 ప్రభాతవార్త : ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాభావంవల్ల రోడ్లు కుంగిపోగా ఆర్టీసీ అధికారులు ఆయా రూట్లలో బస్సులను బంద్ చేశారు. దీంతో రోజు ప్రయాణించాల్సిన పాఠశాల, కళాశాల విద్యార్థులతోపాటు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న సంఘట న చిల్పూర్ మండలంలో నెలకొంది. చిల్పూర్ మండలం లింగంపల్లి సమ్మక్కసారక్క జాతర శివారులో మూలమలుపువద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వ్యవసాయ బావికి ఆనుకుని ఉన్న కొమ్ముగుట్టనుంచి లింగంపల్లి, శ్రీపతిపల్లి, అబ్దుల్నాగారంకు వెళ్లాల్సిన రోడ్డు కుంగిపోయింది.

విరిగిన చెట్లను లెక్కించి

## నివేదిక అందజేయాలి...

సుడిగాలికి ధ్వంసమైన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు చేపడతాం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్ (పలిమెల), నవంబర్ 6, ప్రభాతవార్త : భారీ సుడిగాలికి ధ్వంసం అయిన పంటలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు.పలిమెల మండలం లెంకల గడ్డ శివారు అటవి ప్రాంత పంట పొలాలలో మంగళవారం బారి సుడిగాలి ప్రభావానికి పంటలు, అడవిలో చెట్లు కూలిపోగా సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంటలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలి అని అధికారులను ఆదేశించారు.



## రైతులకు అండగా ప్రభుత్వం

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

2లో

2లో

ఏసీబీకి చిక్కిన

## ఏఈవో సందీప్...

రైతుభీమా కోసం రూ.20వేలు డిమాండ్



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అనేపురం గ్రామానికి చెందిన ఏఈవో గాడిపెల్లి సందీప్ ఏసీబీకి చిక్కిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం అనేపురం గ్రామానికి చెందిన రైతు బిక్కు గత నెల 14న మృతిచెందగా నామినిగా ఉన్న అతని కుమారుడు రైతుభీమా కోసం గత నెల 30న అన్ని ద్రవీకరణ పత్రాలతో మరిపెడ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నాడు.

# ఈ పాపం ఎవరిది

**వరంగల్ బ్యూరో నవంబర్ 6 ప్రభాతవార్త:** ప్రతీ సంవత్సరం వర్షాకాలం వస్తుందంటే గ్రేటర్ వరంగల్ మహానగర ప్రజలు బేంబేలెత్తి పోతున్నారు. చిన్న చిన్న వర్షాలకే త్రినగరిలోని కాలనీలు జలమయం కావడంతో జనజీవనం స్థంభించి పోతోంది. వరదలో మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజల కష్టాలు చీకట్లోనో మగ్గి పోతున్నాయి. ఎవరో చేసిన తప్పిదాలకు సామాన్య ప్రజానీకం మూల్యం చెల్లించాల్సి వస్తోంది. నగరం ముంపు తీరేదెప్పుడు జనజీవనం సాఫీగా కొనసాగేదెప్పుడు. ప్రతీ యేడు భయం గుప్పిట్లో బతుకుతున్న ప్రజాకొత్తగా ఇబ్బంధులు ఎదురుకుంటూనే ఉన్నారు. పుష్కర కాలంగా వరదలను భరిస్తూనే అన్నిరకాలుగా నష్ట పోతూనే ఉన్నారు. సమస్య ఝటిలమేఇటీవల కురిసిన వరదలకు గ్రేటర్ వరంగల్ మహానగరం మునిగిపోయి ఝటిల సమస్యగా మారింది. వర్షాకాలం సామాన్యుల ఇండ్లనుండి బహుళ అంతస్థుల మేడల వరకు ఆదమరిచి నిద్రపోయే పరిస్థితి కరువయ్యింది. గృహాలు వాణిజ్య వ్యాపార వర్గాల ప్రజలకు కంటినిండా నిద్ర లేకుండా చేసింది. యేస్థాయి ప్రజానీకానికి అదే స్థాయిలో నష్టాన్ని రుచి చూపించింది. దినసరి కూలిపని చేసుకునే ప్రజలకు కుటుంబాలు గడవకుండా చేసింది. వరదలకు జరిగిన ఆస్తి, ప్రాణ నష్టాల లోటును పూడ్చులేకుండా చేసింది. కొందరు చేసిన తప్పిదాలకు గ్రేటర్ వరంగల్ మహానగర ప్రజలు శిక్షను అనుభవించాల్సి వచ్చింది. ముంపుకు పరిష్కారమే భారీగా కురిసిన వర్షాలకు నగరం ముంపుకు గురికావడంతో పారిష్కారం కోసం ప్రభుత్వం యంత్రాంగం, ప్రజాప్రతినిధులు తలలు పట్టుకుంటున్నారు. వరదలకు ఏర్పడిన నష్టాన్ని, భాధితులను గుర్తించడానికి వారం రోజులుగా కుస్తీలు పడుతున్నారు. కాలనీలు పర్యటిస్తూ ఫొటోలకు ఫోజులిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు. నష్టపోయినా సామాన్య ప్రజలు పరిహారం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. రివ్యూ మీరుంగులకు సమయం వెళ్ళదీస్తు అసలు పరిష్కారానికి పంగనామం పెడుతున్నారు. ఈలోపు అధికారులు ప్రజాప్రతినిధుల స్థానచలనం అయితే గ్రేటర్ వరంగల్ సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉంచబోతున్నారు. సమస్యకు కారణంగ్రేటర్ వరంగల్ ముంపు సమస్యకు సంస్థాగతంగా ప్రయత్నాలు ప్రణాళికలు జరగడం లేదు. వరంగల్, హన్మకొండ, ఖాజీపేట త్రినగరంలోని చెరువులు, కుంటలు, నాళాలు, రోడ్లు కబ్జాలకు గురు అయ్యాయి. పార్కులు, పాఠశాలలు, భావులు, ప్రభుత్వం స్థలాలు అన్నియు కుదించుకు పోయాయి. ఇండ్లు షాపులు, షాపింగ్ మాల్స్ నాళాలు, రోడ్లపై నిర్మాణాలు జరిగాయి. ఇంకనూ నగరంలో ముప్పై ఫీట్ల రోడ్లకు, మూడు ఫీట్ల రోడ్లకు నిర్మాణాలు జరుగుతున్నాయంటే అతిషయోక్తి లేదు. జరిగిన ఆక్రమణలు, నాళాలు రోడ్ల కుంటల కబ్జాలు తొలగించి ఇకముందు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోకపోతే గ్రేటర్ వరంగల్ మహానగాం ముంపు ప్రాంతంగా మిగిలి పోవాల్సిందే.

ముంపు ముప్పుతో తిప్పలు

వరదలకు వణుకుతున్న మహా నగరం

గ్రేటర్లో పెరుగుతున్న ముంపు ప్రాంతాలు

చిన్న వర్షాలకే మునుగుతున్న కాలనీలు

హద్దుమీరి నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు

బల్దియా రాజకీయ నేతలు పాత్ర దారులే

రియల్ ఎస్టేట్, కబ్జాదారులు సూత్రాధారులే

తలనొప్పిగా మారిన గ్రేటర్ వరంగల్ జనజీవనం

తలలు పట్టుకుంటున్న ప్రభుత్వం యంత్రాంగం





## కుంగిన రోడ్డు...
# నిలిచిన బస్సుల రాకపోకలు

– ఇబ్బందుల్లో గ్రామాల ప్రజలు

– అధికారులు పట్టించుకోవాలని ప్రజల వేడుకోలు

**చిల్పూర్, నవంబరు 6 ప్రభాతవార్త :** ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాభావంవల్ల రోడ్లు కుంగిపోగా ఆర్టీసీ అధికారులు ఆయా రూట్‌లలో బస్సులను బంద్ చేశారు. దీంతో రోజు ప్రయాణించాల్సిన పాఠశాల, కళాశాల విద్యార్థులతోపాటు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న సంఘటన చిల్పూర్ మండలంలో నెలకొంది. చిల్పూర్ మండలం లింగంపల్లి సమ్మక్కసారక్క జాతర శివారులో మూలమలుపువద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల వ్యవసాయ బావికి ఆనుకుని ఉన్న కొమ్ముగుట్టనుంచి లింగంపల్లి, శ్రీపతిపల్లి, అబ్దుల్‌నాగారంకు వెళ్లాల్సిన రోడ్డు కుంగిపోయింది. దీంతో ఆర్టీసీ అధికారులు ఆయా ఏరియాలకు ప్రయాణించే బస్సును రద్దుచేశారు. ఇంకేముందిమూడు గ్రామాల ప్రజలు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇక తిప్పలు తప్పడంలేదు. ఈ మూడు గ్రామాల ప్రజలు బస్సు ఎక్కాలంటే కనీసం ఐదుకిలోమీటర్ల దూరం వెళ్లి బస్సు ఎక్కాల్సిన దుస్థితి నెలకొంది. నియోజకవర్గ ఎమ్మెల్యేతోపాటు సంబంధిత అధికారులు కుంగిన రోడ్డుకు మరమ్మతులుచేసి బస్సుసౌకర్యం కల్పించే విధంగా చూడాలని శ్రీపతిపల్లి, లింగంపల్లి గ్రామాల ప్రజలతోపాటు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలకుచెందిన ప్రజలు ఇబ్బందుల గురించి వివరించారు.

**– పాఠశాలకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడంలేదు..: ఇరుగు తిరుమల (ప్రైవేటు ఉపాధ్యాయురాలు)**

మేము పాఠశాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. రోడ్డు కుంగిపోవడంతో బస్సులు రాకపోవడం వల్ల నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లి బస్సు ఎక్కాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవతీసుకుని సమస్యను పరిష్కరించి మా ఇబ్బందులు తొలగించాలి.

**– రోడ్డుమరమ్మతు చేయించి బస్సుసౌకర్య కల్పించాలి..: పోలవేణి జోగులు (శ్రీపతిపల్లి గ్రామస్థుడు)**

భారీ వర్షాప్రభావంతో రోడ్డు కుంగిపోవడం వల్ల బస్సులు రావడంలేదు. దీంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నాము. గ్రామాల నుంచి పాఠశాల, కళాశాలకు, ఇతర పనుల నిమిత్తం వెళ్లే వారికి కిలోమీటర్ల దూరం నడవాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేయించి బస్సుసౌకర్యం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి.

# రైతులకు అండగా ప్రభుత్వం

– ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రైతులకు అండగా ప్రభుత్వం ఉందని, అధైర్య పడవద్దని అదేవిధంగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం స్టేషన్‌ఘన్‌ఫూర్, జఫర్‌గడ్ మండలాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా పర్యటించారు. ఈసందర్భంగా ముందుగా స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ డిగ్రీకాలేజీని సందర్శించి కళాశాల పరిసరాలను పరిశీలించి కావాల్సిన అదనపు వసతులపైన కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులతో చర్చించారు. విద్యార్థుల హాజరుశాతం పెరగాలని, దీనిపై కళాశాల అధ్యాపకులు దృష్టిపెట్టాలని సూచించారు. అనంతరం శివునిపల్లె గ్రామంలోని ఐకేపీ ధాన్యంకేంద్రానికి వెళ్లి ఇప్పటివరకు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లన్ని పక్కాగా నిర్వహించాలని తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి ఆన్లైన్‌లో ట్యాబ్ నమోదు ప్రక్రియను పూర్తిచేసి ట్యాగ్‌చేసిన మిల్లుకు తరలించాల్లన్నారు. వర్షాలు తగ్గినందున రైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలువేసి త్వరగా మిల్లులకు పంపాలన్నారు. కేంద్రాల నిర్వాహకులు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ఇటీవల కురిసిన తుఫానువల్ల దెబ్బతిన్న వరిపంటల పరిశీలనలో భాగంగా జఫర్‌ఘడ్ మండలం టీ బి తండా గ్రామంలోని రైతు దర్శ్యా వరిపంట పొలాన్ని కలెక్టర్ క్షేత్ర సందర్శన చేశారు. ఈసందర్భంగానష్టతీవ్రత గురించి రైతులతో మాట్లాడి పంట నష్టం నమోదు గురించి డీఏఓ, ఏఓ, ఏఈఓలను త్వరగా యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలవల్ల సాగరం గ్రామచెరువు నిండి ఇసుక మేటలువేసిన పొలాలను క్షేత్ర సందర్శించి గ్రామ రైతులతో కూడా మాట్లాడి నష్టపోయిన పంటల నమోదు పూర్తిచేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తామని ధైర్యన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, తహసీల్దార్, ఇతర మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన ఏఈవో
## రైతుభీమా కోసం రూ.20వేలు డిమాండ్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అనేపురం గ్రామానికి చెందిన ఏఈవో గాడిపెల్లి సందీప్ ఏసీబీకి చిక్కిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం అనేపురం గ్రామానికి చెందిన రైతు బిక్కు గత నెల 14న మృతిచెందగా నామినిగా ఉన్న అతని కుమారుడు రైతుభీమా కోసం గత నెల 30న అన్ని ద్రవీకరణ పత్రాలతో మరిపెడ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆనేపురం క్లస్టర్ ఏఈవో సందీప్ సదరు రైతు కుమారునితో రూ.20వేలు ఇస్తేనే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని డిమాండ్ చేయడంతో అధికారికి లంచం ఇచ్చి పని చేయించుకోవడం ఇష్టం లేక బాధితుడు నేరుగా తమను సంప్రదించగా మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో జేజే రెస్టారెంట్ ఎదురుగా ఉన్న హోటల్లో ఏఈవో సందీప్‌కు రూ.10వేలు ఇస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నేరస్తుడిని శుక్రవారం ఉదయం వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. నిందితుడి బందువులు మరిపెడలో ఉన్నందున వారి ఇళ్లలో కూడా దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్‌లు రాజు, శేఖర్, ఏసీబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన చెట్లను లెక్కించి
# నివేదిక అందజేయాలి...

సుడిగాలికి ధ్వంసమైన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు చేపడతాం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మహదేవపూర్ (పలిమెల), నవంబర్ 6, ప్రభాతవార్త :** భారీ సుడిగాలికి ధ్వంసం అయిన పంటలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. పలిమెల మండలం లెంకల గడ్డ శివారు అటవి ప్రాంత పంట పొలాలలో మంగళవారం బారి సుడిగాలి ప్రభావానికి పంటలు, అడవిలో చెట్లు కూలిపోగా సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంటలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలి అని అధికారులను ఆదేశించారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వాహనం వెళ్ళడానికి అవకాశం లేకపోగా మోటార్ సైకిల్ పై అటవీ శాఖ అధికారులతో కలిసి వెళ్లి నేలకొరిగిన వృక్షాలను పరిశీలించారు. అటవి ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి అడవుల పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ అనీల్, ఎంపిడిఓ సాయి పవన్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరించిన డీఈవో

**జనగామ టౌన్, నవంబరు 6 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా జన విజ్ఞానవేదిక తెలంగాణ ప్రతీసంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -2025 గోడ పత్రికను డీఈవో కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి పి.పింకేష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జనగామ జిల్లా



అధ్యక్షులు బానోతు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతోజు ఉమాదేవి వివరాలు తెలియజేస్తూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ని ఈ సంవత్సరం కూడా పాఠశాల స్థాయి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టెస్ట్లో పాల్గొనటం వల్ల విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి, శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలలోని 8,9,10 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నాలుగు దశలలో జరుగుతుందని పాఠశాలస్థాయిలో నవంబర్ 7న, మండలస్థాయిలో నవంబర్ 21న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీలలో మూడు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విజయవంతంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు కెయల్ మల్రెడ్డి, పి.చంద్రశేఖర్రావు, బండోజు శ్రీనివాస్ చారి, సానికె సత్తయ్య, గోపు శోభన్రెడ్డి, మదూరి వెంకటేశ్, గుండె కనకయ్య, మాడిశెట్టి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

**తరిగొప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :**

పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపోందించు కునేందుకు జనవిజ్ఞాన వేదిక(జెవివి) ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ను




పాఠశాల స్థాయిలో నేటిరోజున 21న మండలస్థాయిలో నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారిని నెల్లుట్ల జానకి తెలిపారు. గురువారం జెడ్పి హెచ్ఎస్ తరిగొప్పుల పాఠశాల ఆవరణలో చెకుముకి పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకు కృషి చేస్తున్న జన విజ్ఞాన కేంద్రం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల కన్వీనర్ ఆవుల అమర్నాథ్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పాలేపు విజయ, ఉపాధ్యాయులు యూసుఫ్పాషా, దొంతుల శ్రీనివాస్, నాగవెల్లి అనిత, కవిత శ్రీ, కుమారస్వామి, సంధ్య, వసంత్ నాయక్, నాగార్జున, ఉమ పాల్గొన్నారు.

# నేడు కంబాలపల్లి సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్కు అంతరాయం

**బయ్యారం,నవంబర్6,ప్రభాతవార్త:**

మండలంలోని కంబాలపల్లి సబ్స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్కు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుమన్ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. గ్రామాల్లో విద్యుత్ తీగెల మరామత్తులు, నూతన పోల్స్ వేయడం తదిరత పనుల నేపథ్యంలో విద్యుత్కు అంతరాయం ఏర్పడనుందని దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# 10న బీసీ విద్యార్థుల ధర్మదీక్షకు అనుమతికోరిన నాయకులు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 6 ప్రభాతవార్త :**

ఈనెల 10న జరిగే బీసీ విద్యార్థుల ధర్మదీక్షకు కేయూ రిజిస్ట్రార్ అనుమతి కోరినట్లు బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా బిసి విద్యార్థి జేఏసీ నాయకులు సుమన్ రాజ్, అజయ్ సింగ్, గణేష్ మాట్లాడుతూ ఈనెల 9న ఎస్డిఎల్సి ప్రాంగణంలో బీసీ విద్యార్థుల ధర్మదీక్ష బీసీ విద్యార్థి జేఏసీ నుంచి నిర్వహించడం జరుగుతుందని, అందుకుగాను ఆ



ప్రాంగణం అనుమతి కొరకు కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ం ా వ ు చ ్ ం ( ద ్ ం న ్ ు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి అనుమతిని కోరగా రిజిస్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా బీసీ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మేమెంతో మాకు అంత వాటాప్రకారం రిజర్వేషన్లు వచ్చేంతవరకు కూడా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యోగులు అన్ని విద్యార్థి సంఘాల నాయకులు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు రాజశేఖర్, అన్వేష్, రాజేష్, అనిల్, శ్రీహరి, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**గార్ల,నవంబర్6,ప్రభాతవార్త:**

మండలపరిధిలోని సీతంపేట గ్రామంలో ఈ నెల 10న వైభవంగా శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విగ్రహదాత ఊరుకొండ శ్రీనివాసరావు-విజయశ్రీ దంపతులు కోరారు. ఈ నెల 7న సాయంత్రం 6గంటల నుండి 9గంటల వరకు వేదపండితులు, యాగ్నికబృందం తిరుమలగిరి యాదగిరి స్వామి, రామాయణం అచ్యుతాచార్యులు వేదమంత్రోచ్ఛరణలు, సన్నాయి తాళాలతో విష్ణు సహస్రనామం, పారాయణం, రామాలయంలోని శ్రీరామునికి హారతి, ప్రతిష్ట అనుజ్ఞ, విశ్వక్సే నారాధన, వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధన, రుత్విగవరణ, మృత్యం గ్రహణం, అంకురారోపణ, తీర్థప్రసాద వితరణ, వాస్తుహోమం, పర్యజ్ఞికరణం, వాస్తు పూజ నిర్వహించబడును. 8న ఉదయం 8గంటల నుండి విశ్వక్సేన పూజ, యాగశాల ప్రవేశం, ద్వారా తోరణం, ధ్వజకుంభారాధన, అరణి మదనం, అగ్నిప్రతిష్ట, మూర్తి కుంభస్థాపన, మూలమంత్ర హోమం, విగ్రహాల ఊరేగింపు, నివేదన, మంగళ నిరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 6గంటలకు శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం, మూల మంత్ర హోమం, మృతికా స్వపనం, నవకలశ సపనం, తీర్థప్రసాద వితరణ, 9న ఉదయం 8గంటల నుండి ద్వారా తోరణ పూజ, కుంభారాధన, రామాయణ పారాయణం, నివేదన మంగల నిరాజనం, సాయంత్రం 6గంటలకు శ్రీవిష్ణు సహస్ర పారాయణం, ఆదివాస హోమాలు, మూలమంత్ర హోమం, శయ్యాదివాసం, చాయాదివాసం, నివేదన, తీర్థప్రసాద వితరణ, 10న బహుళ పంచమి, ఉదయం నిత్యహోమం, పరివార ప్రాయశ్చిత శాంతి, ప్రాణప్రతిష్ట హోమాలు, మహాపూర్ణాహుతి, యంత్ర ప్రతిష్ట, గర్తన్యాసం,



రత్నవ్యాసం, ఉదయం 10.18గంటలకు మేళతాలాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, కళాన్యాసం కుంభాషేకం, దిష్టకుంభం, ప్రథమపూజ, నివేదన నీరాజనం, యాజమాన ఆశీర్వచనం, రుత్విక్ సన్మానాలతో పరిసమాప్తి. అనంతరం గ్రామంలో మహాఅన్నదానం నిర్వహించడం జరుగుతంది. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతంగా చేయాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

# గంజాయి పై కొయ్యూరు పోలీసుల ఉక్కు పాదం ..

## తాజాగా 1.29 కిలోల గంజాయి పట్టివేత

## నలుగురి నిందితుల అరెస్ట్

**మల్హార్ రావు, నవంబర్ 6, ప్రభాతవా**

మండలంలో చాప కింద నీరులా విస్తరిస్తున్న నిషేధిత గంజాయి అమ్మకాలపై కొయ్యూరు పోలీసులు ఉక్కు పాదం మోపారు. తాజాగా బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కొయ్యూరు ఎస్సై 2 వి. రాజన్ కుమార్ కు అనుమానాస్పదంగా గ్రామ శివారులలో ఉన్న మారుతి స్విఫ్ట్ కారును తన సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 1.290 కేజీల నిషేధిత గంజాయిని గుర్తించారు. కారులో ఉన్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా నిషేధిత గంజాయిని 100 గ్రాముల చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారుచేసి మండల కేంద్రమైన తాడిచర్ల తో పాటు ఇతర గ్రామాలలోని వ్యక్తులకు విక్రయిస్తున్నట్లుగా తెలిపారు. కొంతకాలంగా ఒడిస్సా రాష్ట్రం నుంచి తక్కువ ధరకు పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి మండలంలోని వివిధ గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో నిందితులైన బిల్లా బన్నీ, కోట లక్ష్మణస్వామి, విజయగిరి హరీష్ మరియు తోట్ల గణేష్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 1.290 గంజాయి, ఒక మారుతి స్విఫ్ట్ కారును మరియు మూడు సెల్ ఫోన్ లను సీజ్ చేసినట్టు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. మండలంలో వరుసగా నిషేధిత గంజాయిని పట్టుకోవడం పట్ల కాటారం డిఎస్పి సూర్యనారాయణ, కాటారం సిఐ నాగార్జున రావు కొయ్యూరు ఎస్సైలు వడ్లకొండ నరేష్ ,రాజన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈజీ మనీ ,జల్సాలకు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, నిషేధిత గంజాయి విక్రయించిన, కొనుగోలు చేసిన కఠిన చర్యలు తప్పవని కొయ్యూరు ఎస్సై నరేష్ హెచ్చరించారు.

# బెదిరింపులు చేసి డబ్బులు వసూలు చేసిన నిందితుడి అరెస్ట్

**భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవా**


భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ మెయిన్ రోడ్ ప్రాంతానికి చెందిన వ్యాపారి తాటిపల్లి రాజబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడిందనీ సీఐ నరేష్ కుమార్ తెలిపారు. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం తన భూమిపై ఇటీవల నిర్మించిన భవనాన్ని ఒక ఆసుపత్రికి అద్దెకు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్న సమయంలో, భూపాలపల్లి కి చెందిన ఎస్పీకే సాగర్ అనే వ్యక్తి, వచ్చి "నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉందని" ఆరోపిస్తూ డబ్బులు డిమాండ్ చేయ్యగా అట్టి బెదిరింపులకి బయపడి ..2,00,000 నగదు ఇచ్చిన్నప్పటికి అనంతరం మరలా ..4,00,000 డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా, ఈ సంఘటనపై పోలీసు కేసు నమోదు చేసి, నిందితుడు ఎస్పీకే సాగర్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినామని, ఇలాంటి బెదిరింపులు లేదా వసూళ్లకు గురైన ఎవరైనా నేరుగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగలరని భూపాలపల్లి పట్టణ సిఐ డి.నరేశ్ కుమార్ తెల్పినారు.

# పెళ్ళిపత్రికలు పంచేందుకు వెళ్లిన తండ్రి రోడ్డుప్రమాదంలో దుర్మరణం

## - బైక్ను ఢీకొన్న డీసీఎం వాహనం

**బచ్చన్నపేట, నవంబరు 6 ప్రభాతవార్త :**

ఈనెల 13న కుమార్తె వివాహం ఉండగా పెళ్లి పనుల్లో భాగంగా పెండ్లిపత్రికలు ఇచ్చేందుకు వెళ్లిన తండ్రిని డీసీఎం వాహనం ఢీకొనగా అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని ఆలీంపూర్ శివారులో గురువారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి మృతుడి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....హైదరాబాద్లోని ఈసీఐఎల్కు చెందిన బండి శ్రీనివాస్ (50) ఈనెల 13వ తేదీన శ్రీనివాస్కుమార్తె వివాహం నిశ్చయం కాగా, పెండ్లిపత్రికలు పంచడానికి సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని తన చిన్నమ్మ అయిన ఉత్కం సుగుణ వారి ఇంటికి వచ్చి



పెళ్లికార్డు అందించాడని, అనంతరం బయటకు వెళ్లి వస్తానని చెప్పిన శ్రీనివాస్ ముస్త్యాల నుంచి బచ్చన్నపేట వైపు వస్తున్న క్రమంలో మండలంలోని ఆలీంపూర్ గ్రామ శివారులో టీఎస్ 12యుఈ 4152నంబరుగల డీసీఎం వాహనం ఎపీ 22ఎక్యూ 0751నంబరుగల ఫ్యాషన్ప్రో బైక్ ను ఢీకొంది. ఈ సంఘటనలో బైక్పై ఉన్న బండి శ్రీనివాస్ తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడు శ్రీనివాస్కు భార్య లావణ్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన..**
**కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..**
**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజకుమార్**



**మహాదేవపూర్, నవంబర్ 6,ప్రభాతవార్త** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నిరసన నిరసన చేపట్టడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ ఎదుట కాలేజీ కమిటీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకుంటే నిరసన తెలపడం జరిగిందన్నారు. ఏదైతే ఈ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం ఫీజు రీయింబర్స్మెంట్ పైన కమిటీ వేయడం జరిగిందో అలా కాకుండా కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే పెండింగ్ లో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. దాంతో పాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో విద్యార్థి ఉద్యమాలు బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సన, రఘు, ఓంకార, సబితా, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

**మల్హర్ రావు, నవంబర్ 6, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు దాతల సహకారంతో కళాశాల ప్రిన్సిపల్ విజయదేవి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... గత సంవత్సరం ఇదేవిధంగా దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయడం ద్వారా విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడి పబ్లిక్ పరీక్షల్లో 100!! ఉత్తీర్ణత సాధించి తెలంగాణ రాష్ట్రంలో కళాశాల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఈ విద్యా సంవత్సరం లోను మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు మరియు దాతలు ముందుకు రావడం వలన ఇది సాధ్యమైందన్నారు. ఇంకా ఈ సంవత్సరంలో ఇంటర్మీడియట్ బోర్డు సైన్స్ మరియు ఆర్ట్స్ విద్యార్థుల కొరకు కళాశాలలో ఏర్పాటుచేసిన స్పెషల్ తరగతులు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ మరియు క్లాట్ తరగతులు మరియు విద్యార్థుల ముఖ హాజరు సంబంధించి ఇలా ఈ మధ్యాహ్న భోజనం అందించడం వల్ల అధిక శాతం విద్యార్థులు కళాశాలకు హాజరవుతారని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా 100!! ఉత్తీర్ణత సాధించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుకై జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**మహాదేవపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు జూబ్లీహిల్స్ లోని శ్రీనగర్ కాలనీలో గురువారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నవీన్ యాదవ్ ని గెలిపిస్తే ఈ ప్రాంతా ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజలతో మమేకమై ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మలహార్ రావు మండల అధ్యక్షులు బడితల రాజయ్య, జంగిలి శ్రీనివాస్, మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబటి చంద్రమోహన్, పడాల లింగయ్య, సంగెం సత్యనారాయణ, పోలు తిరుపతి, రాజు, జోష్ చైర్మన్ తగరం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## గంగారం సబ్ స్టేషన్‌లో ఆటోమేషన్ ప్రారంభం..


**కాటారం, నవంబర్ 6,ప్రభాతవార్త**

కాటారం మండలంలోని గంగారం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆర్ టిఎఫ్ ఎంఎస్ ప్రక్రియను ట్రాన్స్ కో ఎస్ఈ మల్సూర్ నాయక్ ప్రారంభించారు. దీంతో విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు నాణ్యమైన విద్యుత్తును అందించడానికి సిబ్బంది రక్షణకు ఉపయోగపడుతుందని ఎస్ఈ తెలిపారు. కార్యక్రమం లో ట్రాన్స్ కో డిఈ పాపిరెడ్డి, డిఈ (ఎమ్మార్టీ అండ్ పీ) సదానందం, ఏడీఈలు ప్రశాంత్ రెడ్డి, నాగరాజు, సందీప్ పాటిల్, డివిజన్ లోని పలువురు ఏఈలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన తోట జనార్దన్..

**కాటారం, నవంబర్ 6,ప్రభాతవార్త**



కాటారం గ్రామపంచాయతీలోని ఇప్పలగూడెం కు చెందిన డొంగిరి గట్టయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్దన్ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో మానేం రాజబాబు, తోట బాపు, గోగు రాజబాబు, గజ్జల శంకర్, తోట సతీష్, తదితరులు పాల్గొన్నారు.




## లెంకలగడ్డలో శిక్షణా ఐఏఎస్ అధికారుల బసకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహాదేవపూర్ (పలిమెల), నవంబర్ 6, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామంలో శిక్షణా ఐఏఎస్ అధికారుల బసకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం స్వయంగా పరిశీలించారు. ఈ నెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ముస్సోరి నుండి వస్తున్న శిక్షణా ఐఏఎస్ అధికారుల బృందం లెంకలగడ్డ ప్రాథమిక పాఠశాలలో బస చేయనున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో పాఠశాల భవనం, వసతి, విద్యుత్, నీరు, పారిశుధ్య కార్యక్రమాలు, భద్రత వంటి అంశాలపై అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు స్థానికంగా సమన్వయం చేసుకొని ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.తహశీల్దార్ అనిల్, ఎంపిడివో సాయి పవన్, ఎంఈవో ప్రకాశ్‌రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాది కాని భూమిని తొలగించండి

**తహసీల్దార్ కు తోట యశ్వంత్ వినతి**



**మల్హర్ రావు, నవంబర్ 6,ప్రభాతవార్త** మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల సర్వేనెంబర్ 303/ఏ లోగల 039 గుంటల భూమి తన కుమారుడి పేరు పైన ధరణి పోర్టల్ లో నమోదు చేయబడింది కానీ అట్టి భూమి తనది కాదు ప్రస్థుతం ఉన్న పోర్టల్ నుండి డిలీట్ చేయాలని కోరుతూ తొట రాజేశ్వరరావు గురువారం మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాజేశ్వరరావు సమర్పించిన ధరఖాస్తు పై విచారణ చేసి సర్వే నెంబర్ ను వారి ఖాతా నుండి తొలగిస్తామని తెలిపారు. మండలంలో ఇతరుల భూమి తప్పుగా తమ తమ పేర్లపై నమోదై ఉంటే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. తొట రాజేశ్వరరావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధరఖాస్తు అందజేయడం అబినందనీయమని హర్షం వ్యక్తం చేసిన తహసీల్దార్ రాజేశ్వర్ రావు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాదేవపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, సూరారం, పెద్దంపేట సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోదారులకు నేడు 33 కెవి లైన్ మరమత్తుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతుందని తెలిపారు. కావున వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

# హమాలీలను అన్యాయం చేస్తున్న డీలర్‌పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ సాగర్. ప్రస్తుతం హమాలీ పనిచేయుచున్న కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్న డీలర్ పై చర్యలు తీసుకోవాలని, హైకోర్టు హమాలీ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం ఏఐఎఫ్టియు (న్యూ ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం. నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్దన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గల హమాలీ కూటు, గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేయటం జరుగుతుందని, గత పది రోజుల క్రితం పై కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్ ను తొలగించి నూతనముగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డీలర్షిప్ ఇవ్వగా సాగర్ డీలర్ షిప్ తీసుకున్నా అనంతరం గత ఏడు



సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాము లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదామును లీజుకు తీసుకోవడం జరిగిందన్నారు. తేదీ 22 అక్టోబర్ 2025 నుండి మీ పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదు అని చెబుతూ, బీహార్ హ మాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేయడం జరుగుచున్నది. ఇలాంటి పరిస్థితుల్లో గత ఏడు సంవత్సరములుగా పై మూడు సిమెంట్ కంపెనీలలోని నర్సంపేట డీలర్షిప్ వద్ద పనిచేయుచున్న 40 మంది హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయి. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని, ఈ హమాలీ కార్మికులు గత కొన్ని సంవత్సరములుగా చేయుచున్న హమాలీ పనులపై హక్కు మాదే కనుక మా పనులు మాకు కల్పించాలని కోరుతూ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫ్ వరంగల్‌కి పై మూడు సిమెంట్ కంపెనీలకు సంబంధించిన నర్సంపేట డీలర్స్ అయినా శ్రీనివాసులు సాగరులపై చర్యలు తీసుకొని సజావుగా మా కార్మికుల హమాలీ పనులు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకొని మా కార్మికుల హక్కులను కాపాడాలని ఫిర్యాదు చేశాయి. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ బుర్ర ఆనంద్ ఈర్లపైడి భూమా అశోక్ బర్ల గౌరయ్య, మరియు ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్దన్, ఇప్ప బాబు, కుమారస్వామి, ఐలయ్య, రమేషు, నర్సింగం, రవి శ్రీనివాస్, శంకర్, లింగయ్య, రణధీర్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ చట్టబద్ధతకు 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

## -ప్రొఫేసర్ వెంకటనారాయణ

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశానికి చట్టబద్ధత కల్పించడం కోసం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ప్రొఫేసర్ వెంకటనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీసీ దీక్షా శిబిరాన్ని జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ శిబిరానికి దండు రవి అధ్యక్షత వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామి ప్రకారం విద్యా, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను కల్పిస్తూ రెండు వేర్వేరు బిల్లులను శాసన సభల్లో ఆమోదించి గవర్నర్‌కు పంపాడన్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాల్సి ఉండగా ఏడు నెలలుగా కాలయాపన చేస్తూ బీసీల నోట్లో మట్టి కొడుతుందన్నారు. ఆ



పార్టీ ఎంపి, ఎమ్మెల్యేలు బీసీ రిజర్వేషన్‌పై స్పందించాలని లేకుంటే భవిష్యత్‌లో గ్రామాలకు రానివ్వమన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. మన పక్క రాష్ట్రమైన తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు అమలు చేయాలని సెక్షన్ 13 సి, బి ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఆమోదించి రాష్ట్రానికి పంపిస్తే మళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి కేంద్రానికి పంపిస్తుందని అప్పుడు కేంద్రమంత్రి మండలి ఆమోదించి రాష్ట్రపతికి సిఫార్సు చేస్తే 9వ షెడ్యూల్‌లో చేర్చవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులతో డిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రిని కలిసి ఒప్పించాల్సిన బాధ్యత ఉందని రాభోయే రోజుల్లో బీసీ బిల్లు ఆమోదం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ దీక్షలో కే.వీరస్వామి, సోమ రామ్మూర్తి, మల్లేషం, జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య, నీలారపు నరేందర్, సోల్తి రవి, అంబటి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, డా.జగదీశ్వర్, గుంటి రామచందర్, డా.జయుడు, సోల్తి అనిల్, సోల్తి మధు, అశోక్, చంద్రమౌళి, జీజుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

-మౌన దీక్ష...

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కడారి సురేష్‌యాదవ్, కురిమిల్ల రమేష్, చిలువేరు కోమ్మాలు, ఒర్సు సాంబయ్య, బర్ల యాకయ్య, కుమారస్వామి, నూనె రంజిత్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం

చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

మండల సమైక్య కార్యాలయంలో బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారని, బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాల గురించి కూడా తెలపారు. బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించి ఎవరి గ్రామంలో అయినా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియ జేయాలని, టోల్ ఫ్రీ నెంబర్స్ 181,14567,1930 గురించి తెలియ జేశారు. శ్వేత మాట్లాడుతూ చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడ దని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షి స్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఏపీఎం తిలక్, సీసీ సుజాత, నూరున్నిసా బేగం, కట్టయ్య, మహిళలు పాల్గొన్నారు.

## నెక్కొండలో రహదారి మరమ్మత్తులు

నెక్కొండ, నవంబర్ 6, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా గుంతలపడి, అనేకప్రమాదాలకు దారితీస్తున్న రహదారి సమస్యను పరిష్కరిం చేందుకు స్థానిక పోలీసులు, పంచాయతీ అధికారులు ముందుకు వచ్చారు.ఎస్సై మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ ఈవో సదానందం నేతృత్వంలో పోలీస్ సిబ్బంది స్వయంగా ముందుకు వచ్చి డస్ట్‌తో రహదారిని తాత్కాలికంగా మరమ్మత్తు చేయించారు. ఈ చర్యతో రహదారి పై ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తాత్కాలికంగా అయినా ప్రమాదాల నుండి ఉపశమనం పొందారు.ప్రజల భద్రత పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించిన నెక్కొండ పోలీస్ అధికారుల ఈ సేవాభావం స్థానిక ప్రజల ప్రశంసలు పొందుతోంది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ ఈ ఓ సదానందం కానిస్టేబుల్ రమేష్, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల ఫోన్‌లకు స్పందించవద్దు

దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త

చరవాణి వాడుతున్న విద్యార్థులు, ఉద్యోగులు ఎవరైనా అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్‌కాల్స్ వస్తే ఎవరు స్పందించకూడదని దుగ్గొండి ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. ఆదర్శవాణి పాఠశాలలో గురువారం సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా సైబర్ అవర్నెస్ నిర్వహించారు. డిజిటల్ యుగంలో విద్యార్థులు ఇంటర్నెట్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అపరిచిత వ్యక్తుల లింక్‌లు ఓపెన్ చేయవద్దన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం చేయాలన్నారు. మొబైల్ కొత్త వ్యక్తులకు ఇవ్వవద్దన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లు వాడవద్దన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నగనబోయిన రవి, డైరెక్టర్ బత్తిని బిక్షపతి, పోలిసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం నప్రారంభం

నెక్కొండ, నవంబర్ 6, ప్రభాతవార్త

రెడ్లవాడ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి. దూదిమెట్ల కొమురయ్య, వ్యవసాయ అధికారులు మాజీ ఎంపీటీసీ రవి, రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు, దుదిమెట్ల రాజమౌళి, రావుల వేణు,సుంకర బోయిన ఐలయ్య, శివలాల్, బాలాజీ ,వెంకట్రామ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికు ఘన సన్మానం

నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త



కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో క్రీడా, ఉపాధ్యాయురాలు కొక్కు సుజాతను పాఠశాల సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్,పాఠశాల విద్యాసంచాలకులు డాక్టర్ ఈ నవీన్ నికోలస్ మాట్లాడుతూ.. గురుకుల విద్యాలయంలో గత 14 సంవత్సరాలుగా క్రీడా వ్యాయామ ఉపాధ్యాయు రాలుగా విధులు కొనసాగిస్తూ విద్యార్థులకు ఆరోగ్యాల పట్ల సలహాలిస్తూ వ్యాయాయం క్రీడల వల్ల మానసిక ఉల్లాసం ఇలాంటి విషయాలను అవగాహన కలిగిస్తూ విశిష్టమైన నిబద్ధతతో మార్షల్ ఆర్ట్స్ ప్రోత్సహిస్తూ విద్యార్థులలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేటగా కొనసాగుతూ సేవలందించారని గుర్తు చేశారు. తన శిష్యురాలు ఏ మానస తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించే విధంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. క్రీడా,వ్యాయామ ఉపాధ్యాయురాలు సుజాతనుసుజాతను పాఠశాల ప్రత్యేక అధికారి సునీత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా విజేందర్

చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్క విజేందర్ నియమితులయ్యారు. ఇటీవల గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన నూతన అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పూర్తిస్థాయిలో నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా తాళ్ల పెల్లి నర్సయ్య, ప్రధానకార్యదర్శిగా కోల విజయ్, ఉపాధ్యక్షులుగాతోట రాము, ధరమ్ సోతు ఆల్యా, జంగిలి సంపత్, కోశాధికారిగా మాచర్ల ఎల్లగౌడ్, సంకటి చంద్రమోళి, సహాయ కార్యదర్శి.సిద్ధ క్రాంతి కుమార్, గోపు శ్రీనివాస్ రెడ్డి, జెట్టబోయిన వీరభద్రయ్యలు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులు కేంచ కుమారస్వామి దొంతి శ్రీనివాస్ గౌడ్, ఆరే కట్టయ్య, వనపర్తి చేరాలు, ఉప్పుల వీర స్వామి,లక్క స్వామిలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధుసుధన్ రెడ్డి, మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, బీసీ సెల్ మండల కార్యదర్శి చేవ్వ సంపత్, మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ, మెంతుల రమేష్, చేవ్వ బక్కన్న, జెపాల్ రెడ్డి, చిట్టె రవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త



విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని నారాయణతండా, మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం ప్రారంభించారు. ముందుగా పాఠశాలలో మౌళిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి పాటాలను బోధించాలన్నారు. ఆటపాటల ద్వారా విద్యార్థులకు బోధిస్తే మంచిగ అర్థం అవుతుందన్నారు. విద్యార్థులకు మెలుకువలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డి, మంజుల, పాల్గొన్నారు.

## హరీష్‌రావును పరామర్శించిన దుగ్గొండి నాయకులు

దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త



మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి [illegible] సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా దశదిన కర్మకు దుగ్గొండి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు తన్నీరు హరీష్‌రావుని హైదరాబాద్‌లో కలిసి సంతాపం వ్యక్తం చేశారు. సానుభూతి తెలియజేసివారిలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నంమొగిలి, సీనియర్ నాయకులు ఎన్ఆర్ఐ శాన బోయిన రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ తోటకూరి రాజు, భూంపల్లి రజనీకా రెడ్డి, మాజీ ఎంపిటిసిలు పిండి కుమార్ స్వామి, బానోతు రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రోటీన్ పౌడర్,పండ్లు,పంపిణీ

## గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య పట్ల అవగాహన సదస్సు, పౌష్టిక ఆహారం అందజేత.

వెంకటాపురం ప్రభాత వార్త,





కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలోని ఆలుబాక, ఏదిర గ్రామాల్లో ఉన్నటువంటి150 గర్భిణి స్త్రీలకు, బాలింత లకు, ఆరోగ్య పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాపురం ప్రభుత్వ వైద్య అధికారి మొబైల్ డాక్టర్ భాస్కర్ (ఎం సి హెచ్) కాఫెడ్ స్వచ్ఛంధ ఈ డైరెక్టర్ లూర్దు రాజు హాజరు కావడం జరిగింది ప్రోటీన్ పౌడర్,పండ్లు గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు అందజేశారు. ముందుగా ప్రోటీన్లు మన శరీరానికి అవసరమైన పోషకాలు అవి శరీరం కణజాలం యొక్క భాగంలో ఒక ఇంధన వనరులుగా కూడా బాగా పని చేస్తాయని అన్నారు. యొక్క ప్రోటీన్ లో, కార్బన్ హైడ్రేట్లు, వలే అదే శక్తి సాంద్రతను కలిగి ఉంటాయన్నారు. బలమైన పౌష్టికాహారం ప్రోటీన్లు, పండ్లు తినటం వలన చాలా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టిక ఆహారము అనగా ఎక్కువ పాలు, పండ్లు, ఆకుకూరలు పప్పు, మాంసము, చాపలు ఎక్కువ తీసుకోవాలని మీరు ఆరోగ్యంగా ఉండాలి మీరు ఆరోగ్యంగా ఉంటేనే కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యం ఉంటదని చెప్పడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం. బిడ్డకు పాలు పట్టేటప్పుడు సరైన జాగ్రత్తను తీసుకోవాలని కుటుంబ సభ్యుల సహాయం కూడా తీసుకోవాలని అలాగే వైద్యుని సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. వెంకటాపురం మండలం ఏదిర వైద్య అధికారి పవన్ ,సూపర్వైజర్ కోటిరెడ్డి,వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది. హనుమంత్, వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది.కామేష్ , మండలాల యానినేటర్స్ ప్రశాంత్, నరేష్,భాస్కర్, అకౌంటెంట్ సుజల, స్వరూప, రమాదేవి, ఉష, ఇందిరా, పద్మ, ఏఎన్ఎం ధనలక్ష్మి శ్రీ, కిష్ణవేణీ, లక్ష్మీ శ్రీ, వెంకటరమణ ఆశా వర్కర్లు బాలింతలు,గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గని మేనేజర్ కు ఏఐటియూసి మెమోరండం

భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త



సింగరేణి గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 6వ గని పిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి గని మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని, తక్షణమే మెడికల్ బోర్డును ప్రారంభించాలని, కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, అలవెన్స్ ( పెర్క్స్) పై పన్నును కోల్ ఇండియా మాదిరిగా మనకు కంపెనీ చెల్లించాలని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే నిమ్మక పత్రాలు ఇవ్వాలని, మారు పేరులతో ఉద్యోగం చేస్తున్న వారి సమస్యను పరిష్కరించి వారికి అవకాశం కల్పించాలని, డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని,ఎన్నో రోజుల నుంచి పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలని, ఇతర సమస్యలపై గని మేనేజర్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈనెల 8 సాయంత్రం 4 గంటలకు జీఎం కార్యాలయం ముందు జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని కార్మిక సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రాజన్న గారు,అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు, షిఫ్ట్ ఇంచార్జిలు,మెన్స్ కమిటీ సభ్యులు సేఫ్టీ కమిటీ సభ్యులు, కార్మిక సోదరుల భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన

మహాదేవపూర్, నవంబర్ 06, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు పలిమేల, మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం డి హెచ్ ఈ డబ్ల్యూ , సి హెచ్ ఎల్, సఖీ విభాగాల సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం జరిగింది అని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, ఆడపిల్లల చదువు, బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత, మహిళల సమస్యల పైన అవగాహన మల్లేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక , సూపర్వైజర్ శివరానీ , డి హెచ్ డబ్ల్యూ కోఆర్డినేటర్ అనూష , సఖి సరిత , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, పున్నం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి ఆధ్వర్యంలో నిరసన

భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త

సింగరేణి గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి ఏరియాలోని ఎస్ అండ్ పిసి ఇన్చార్జ్ సాంబయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి సెక్యూరిటీ ఆఫీసర్ కు వినతి పత్రం సమర్పించారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని, తక్షణమే మెడికల్ బోర్డును ప్రారంభించాలని, కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, అలవెన్స్ ( పెర్క్స్) పై పన్నును కోల్ ఇండియా మాదిరిగా మనకు కంపెనీ చెల్లించాలని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, మారు పేరులతో ఉద్యోగం చేస్తున్న వారి సమస్యను పరిష్కరించి వారికి అవకాశం కల్పించాలని, డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని,ఎన్నో రోజుల నుంచి పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలని, ఇతర సమస్యలపై సెక్యూరిటీ ఆఫీసర్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈనెల 8 సాయంత్రం 4 గంటలకు జీఎం కార్యాలయం ముందు జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని కార్మిక సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ములుగు వార్త

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

వెంకటాపురం ప్రభాత వార్త,



ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలనే ఉద్దేశంతో వెంకటాపురం మండలంలోని మూడు క్లస్టర్ల రైతు వేదికలలో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, కేవన్ బయోసైన్సెస్ కంపెనీ సంయుక్తంగా రైతులకు, ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఆయిల్ పామ్ సాగు విధానం, నీటి సదుపాయం, ఫెర్టిలైజర్ యాజమాన్యం, చీడపీడలు నియంత్రణ, ప్రభుత్వం అందిస్తున్న రాయితీ తదితర వివరాల గురించి ఉద్యాన శాఖ అధికారి కోపిరి లావణ్య, వ్యవసాయ అధికారి నవీన్, ఆయిల్ పామ్ ప్రతినిధులు సత్యేంద్ర, సాంబశివ రావు రైతులకు క్లుప్తంగా వివరించారు. మరిన్ని వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. లావణ్య మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జ్ తప్పనిసరిగా 20 ఎకరాలు చేపించాలని అందుకు సంబంధించిన రైతు పొలం పట్టా పుస్తకం, వన్ బి ,ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు పుస్తకం, ఫోటో, డాక్యుమెంట్స్, డిడి అమోంటు ఆయిల్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి అందజేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులు మిగతా వారికి సైతం అవగాహన కల్పించి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేయాలన్నారు. మండలాల్లోని వెంకటాపురం, పాత్రాపురం, మరికాల రైతు వేదికలలో అవగాహన సదస్సుకి సంబంధిత ఉద్యాన అధికారి , వ్యవసాయ ఏఈఓ లు, ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు సత్యేంద్ర, సాంబశివ రావు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జీలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

## తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డిని కలిసి విన్నవించిన ములుగు జిల్లా జర్నలిస్టులు........

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త :** ములుగు జిల్లా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని ములుగు జిల్లా జర్నలిస్టులు కోరారు. గురువారం హైదరాబాదులో ములుగు జర్నలిస్టులు, ఐ. జే. యూ ములుగు జిల్లా అధ్యక్షులు షఫీ హమ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, కార్యదర్శి చిదిరాల వాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ములుగు జిల్లా జర్నలిస్టుల స్థితిగతులు, పరిస్థితులను ప్రెస్ అకాడమీ చైర్మన్ కు వివరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలోని పొద్దుటూరులో గల ప్రగతి రిసార్ట్ లో జరిగిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ. జే. యూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని ములుగు జిల్లాలో ఐజేయూ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను వారు ఈ సమావేశంలో వివరించారు. అదేవిధంగా ఐ జే యూ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో చేపట్టిన సభ్యత నమోదు పుస్తకాలను రాష్ట్రస్థాయి బాధ్యులకు ఈ సమావేశంలో అందించడం జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటిగా సభ్యత్వాలు పూర్తి చేసినందుకు గాను రాష్ట్ర నాయకత్వం ములుగు జిల్లా ఐ జే యూ నాయకులను అభినందించారు. అంతేకాకుండా ములుగు జిల్లా ఐ జే యూ నాయకులు షఫీ,సతీష్,వాసు లు ఇటీవల హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన రాజేష్ యాదవ్ ను సైతం కలిసి శుభాకాంక్షలు తెలియడం తో పాటు శాలువాలతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా ఐ జే యూ జాతీయ నాయకులు,సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి అమర్ ని సైతం మర్యాదపూర్వకంగా కలిసారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం సాయంత్రం వరకు కొనసాగించినట్టు జర్నలిస్టులు తెలిపారు



# మత్స్యకారుల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్





**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. గురువారం వెంకటపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామము లోని మారేడుగొండ చెరువులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ !! స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు, లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 20252026 సం//నకు (478) సీజనల్ చెరువులు, (02) రిజర్వాయర్ లు మరియు (08) పెరినియల్ చెరువులలో 1,57,55,224 లక్షలచేప పిల్లల విడుదల/పంపిణీ కొరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. చేప పిల్లల పంపిణి ద్వారా చేపల ఉత్పత్తి మరియు దిగుబడులు పెరగడం, మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగడం, దళారుల ప్రమేయం తగ్గడం, మత్స్య కారులు స్వేచ్ఛగా అమ్ముకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలోని వినియోగదారులకు తాజా చేపలు అందుబాటు ధరలకు దొరకడం, ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు సాదు రఘు, జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, లక్ష్మీదేవి పేట సొసైటీ అధ్యక్షుడు సాధు శంకర్, ఫిషరీస్ టెక్నికల్ ఆఫీసర్ పి.రమేష్, ఎఫ్.ఎ.ఎన్. మోనిక, ప్రజా ప్రతినిధులు, మత్స్య కారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర, బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:** రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించాలని అధికారులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ ఆదేశించారు. గురువారం వెంకటాపూర్ మండలములోని లక్ష్మీదేవిపేట గ్రామము నందు గల ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో వెన్నెల గ్రామైక్య మహిళా సంఘం ద్వారా నడుపుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, దళారులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని, ఎప్పటికప్పుడు ట్యాబ్ నందు రైతుల వివరాలు నమోదు చేసి మద్దతు ధర , బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాప్యం చేసినచో తక్షణమే చర్య తీసుకోకపోవడం జరుగుతోందని ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తేమ శాతం చూసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు బి రాంపతి, తహసీల్దార్ గిరిబాబు ఆర్ఐ సుధాకర్, ఏ ఈ ఓ దయానా, ఏపీఎం ధర్మ మేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిన్నోజు సూర్యనారాయణ,



వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సేద సారంగం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ తిరుపతి, మాజీ ఎంపీటీసీ బానోత్ భాస్కర్, నక్క సదయ్య, నాయకులు వీరగాని సాంబయ్య, అజ్మీర హరీష్ , తండ రమేష్, అంతటి రాము , ముడిగే రాజకుమార్, ఎంబటి సదయ్య, సి సి లు ఐలయ్య, సమ్మక్క, వెన్నెల గ్రామక్య సంఘం అధ్యక్షురాలు కొత్తపెల్లి శ్రావణి ,కొనుగోలు సెంటర్ ఇన్చార్జి చిర్ర స్వర్ణలత, సంఘ నాయకులు జాడి రమ, కుమ్మరి లత, వీరగాని రమాదేవి ,కందికొండ అన్నపూర్ణ, బుక్ కీపర్ గుండ్ల రమేష్ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు

# సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

### ఉల్లాస్ మరియు టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణ బాబు



**ప్రభాత వార్త వాజేడు** వాజేడు మండలం మండల సమైక్య కార్యాలయం లో విద్యాశాఖ మరియు డి ఆర్ డి ఏ సమన్వయంతో సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యంతో విద్యా శాఖధికారి తేజవత్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన మహిళా సంఘాలకు రిసోర్స్ పర్సన్స్ లతో ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా ఉల్లాస్ మరియు టాస్ జిల్లా సమన్వయ కర్త పీర్ల కృష్ణ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా అందరూ కృషి చెయ్యాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామాల్లో సమిష్టి గా విద్యా శాఖతో సమన్వయం చేసుకొని అందరిని అక్షరాస్యులను చెయ్యాలని పిలుపునిచ్చారు. అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనివార్య కారణాల వల్ల చదువుకు దూరమైనటువంటి పెద్దవారిని మరియు మహిళలను మరలా చదువు వైపు ప్రోత్సహించి దీని ద్వారా వయోజనులను వృద్ధిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేసారు. ఎంఈఓ మాట్లాడుతూ మహిళల్లో అక్షర జ్యోతులు వెలిగించాలని ప్రభుత్వం సంకల్పించింది నిరక్షరాస్యత నిర్మూలన అర్థంతరంగా చదువు మానేసిన వారికి విద్యను అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ చేశాయని తెలియజేశారు. వాజేడు మండలంలో లెర్నర్స్ 1449, వాలంటీర్స్ 177 మందిని గుర్తించి మ్యాచింగ్ బ్యాచ్ చేసి ఒక వాలంటరీకి 10 పదిమంది లెర్నర్స్ ను విభజన చేసి విద్యను అందించే విధంగా కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది .అదే విధంగా ఏపిఎం సతీష్ మాట్లాడుతూ మండలంలో సంపూర్ణ అక్షరాస్యత ఆశయంగా ప్రత్యేక కార్యచరణతో మండల నిరక్షరాశులను గుర్తింపును చేపడతామని ఈ ప్రక్రియను మండల విద్యాశాఖ తో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖల సహకారంతో ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయం సతీష్,సి ఆర్ పి లు రాజేశ్వరి, సునీత,సీసీలు మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, సత్యనారాయణ, అకౌంటెంట్ భవాని,వి ఏ ఓ లు మరియు వి ఓ లు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# కమలాపురం లోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో అన్నదానం. ప్రత్యేక పూజలు.

**మంగపేట నవంబర్6, ప్రభాతవార్త.** మంగపేట మండలం కమలాపురంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం లో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో నిత్యం అభిషేకం పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు చుండూరు రామసుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ప్రతీ గురువారం ఆలయంలో అన్నదానం భక్తులు, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగపేట గ్రామానికి చెందిన మయూరి ఫోటో స్టూడియో యజమాని నరేష్, శివరంజని దంపతులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేశారు.

# ఏటూర్‌నాగారం వార్త

## కమలాపురం గ్రామ బీసీ ఐక్యవేధిక కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.

కోడెల నరేష్.



**మంగపేట నవంబర్6, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ బీసీ ఐక్య వేదిక నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులు గా గంగుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి గా ఆకుల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గార బాలకృష్ణ, కోశాధికారి గా మండల రవీందర్, ఉపాధ్యాక్షులు గా కాసర్ల సాంబయ్య ,రాచకొండ శ్రీను కార్యదర్శులు గా ఎనగందుల లక్ష్మణ్ ,యాదండ్ల రాజయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ గాప్రచార కార్యదర్శులు గా కొత్తపల్లి గంగుల్, బత్తుల వెంకన్న గౌరవ అధ్యక్షులు గా చింత పున్నారావు, పబ్బోజు సత్యనారాయణ చారి, కోరుకొప్పుల శంకర్, వడ్లకొండ వీరయ్య, వేమా సురేష్, గౌరవ సలహాదారులు గా బత్తుల శోభన్, తాంబూరి శంకర్, కాసర్ల చంద్రం, తాంబూరి శ్రీను, గుడిసేవ నాగేశ్వరరావు గా ఎంపిక అయ్యారని మండల అధ్యక్షుడు నరేష్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 06 :



రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఏటూరు నాగారం డిగ్రీ బాలికల గురుకులకళాశాల విద్యార్థినిలు మేఘన, కీర్తనలు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల ,పిడి. డి .అరుణలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ ఖో ఖో పోటీలు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించగా తమ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. టీచర్ వెల్ఫేర్ సొసైటీ (ఆర్ టి డబ్ల్యూ ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో నేటి నుండి జరగబోయే 58 వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర ,జాతీయ స్థాయిలో రాణించి కళాశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సంద ర్భంగా వారు అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా క్రీడా నైపుణ్య ప్రదర్శించి రాణించాలని , జాతీయ స్థాయిలో క్రీడారంగంలో రాణించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది అన్నారు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

## దశదినకర్మలకు హాజరైన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ.

**మంగపేట నవంబర్6, ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన దిద్ది కాశినాదం (రిటైర్ టీచర్), దశదిన కర్మలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజరి సురేంద్రబాబు, మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నరసయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బసారికానీ హరికృష్ణ, బసారికానీ నాగర్జున, తదితరులు పాల్గొన్నారు.

# సోమదేవరపల్లి లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*ధర్మసాగర్ నవంబర్ 6 (ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లిలో కీర్తి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సిసి సంపత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మహిళలకు పలు సూచనలు చేశారు. రైతులకు పాడి క్లీనర్స్ మాయిశ్చర్ మీటర్ వెయింగ్ మిషన్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని రైతుల నుండి ధాన్యాన్ని సేకరించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు అందించే సేవలను వివరించారు. రైతులు ధాన్యం విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు తేమ 17 శాతం లోపు ఉండేలా చూడాలన్నారు. అప్పుడే గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు.



ప్రభుత్వం ఏ గ్రేడ్ రకధాన్యానికి క్వింటాకు 2389 రూపాయలు 500 బోనస్ తో కలిపి ఇస్తుందని సాధారణ రకానికి 2369 రూపాయలు చెల్లిస్తుందని రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎ రాజు వివో అధ్యక్షురాలు మోనిక సభ్యులు భాగ్యలక్ష్మి ఉమ మమత వసంత ఎలిష హమాలీలు రైతులు మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలను ప్రారంభించిన డి ఆర్ ఓ విజయలక్ష్మి



*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 6*

రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించే 11 వ జోనల్ స్పోర్ట్స్ మీట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్ ఓ విద్యా రాణి, డి సి ఓ అపర్ణ,స్పోర్ట్స్ ఆఫీసర్ రుక్మిని మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలు పాల్గొన్నారు. మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలుముఖ్య అతిథులకు పాఠశాల బ్యాండ్ బృందం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అబ్బురపరిచాయి. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని దీనిని విద్యార్థులు సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను హ్యాండ్ బాల్ పోటీలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత తో పాటు వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు,పీటీలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల చెందిన ప్రిన్సిపాల్స్, రాయపర్తి ఎమ్మార్వో, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి ఎండి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన ఆర్టిసి ఎస్సీ, ఎస్టీ నాయకులు

**నవంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య ని హైదరాబాదులోని వారి కార్యాలయంలో టి జి ఎస్ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బట్టు రాజయ్య నాయక్, వెల్దురి బాబు, గద్దం తిరుపతి , తాళ్ల కొమురయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి ఎప్పుడు వచ్చినా తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే వెంటనే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది అని ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తెలియజేశారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఈనెల11న



బస్సు భవన్ లో టిజిఎస్ ఆర్టిసి యాజమాన్యంతో జరిగే సమీక్షా సమావేశంలో ఆర్టీసీ లో ఉన్న సమస్యలపై చర్చించడం జరుగుతుంది అని వివరించడం జరిగింది. కమిషన్ చైర్మన్ కి ఎస్సీ ఎస్టీ ఆర్టీసీ నాయకులు పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. సందర్భాన్ని పురస్కరించుకొని రాజయ్య నాయక్ ( ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ) మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం

*పరకాల నవంబర్ 6 (ప్రభాత వార్త)*

దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతూనే ఉందని బిసి సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ అన్నారు. బిసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ...బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర ప్రభుత్వం బీసీలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో, రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో అంతే స్థాయిలో సీట్లు కేటాయించాలని, ఓట్లు బీసీలవైతే రాజ్యాధికారం అగ్ర వర్ణాలకు అవుతుందన్నారు. బీసీ జనాభా గత పది సంవత్సరాల్లో గణనీయంగా పెరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాదని, రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు 60 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎలా ఉద్యమించామో అలాగే రిజర్వేషన్లు సాధించుకునేందుకు అంతకంటే ఎక్కువ చైతన్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరు ఏ పార్టీ జెండా పట్టుకున్నా బీసీలమంతా ఒక్కటేనని, అన్ని రంగాల్లో బీసీ జనాభా ఎంత ఉందో అంత శాతం రిజర్వేషన్ సాధించుకునేందుకు ఉద్యమిస్తామన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త రఘుపతి గౌడ్, చిర్ర హరీష్,ఏకు రాజు, అమ్మడి శ్రీనివాస్,ఏకు సుధాకర్,మచ్చ పోషాలు, దండే శంకర్, రవీందర్, రాజు, పరమేష్, బొచ్చు బాబు,మనిగంటి రమేష్, గుడికందుల సాంబయ్య, దూలం వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాల గోస

**పని ఎక్కువ జీతాలు తక్కువ**

**ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల కుటుంబాలు రోడ్ల పాలు**

**పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం**

*నవంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హనుమకొండ జిల్లా లో నేషనల్ హెల్త్ మిషన్ లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఆల్ క్యాడర్ ఉద్యోగులు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరలలో, సబ్ సెంటర్స్ లలో, ఎస్ ఎన్ సి యు, డి టి సి ఓ లలో తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలిపారు. ప్రధానంగా క్రింది సమస్యపై వారు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపినట్లు ఎన్ హెచ్ ఎం రాష్ట్ర నాయకులు ఎండి రుక్మొద్దీన్ తెలియజేశారు.డిమాండ్స్, 1) పెండింగ్ లో ఉన్న రెండు నెలల( సెప్టెంబర్ 25 !! అక్టోబర్25) జీతాలు వెంటనే విడుదల చేయాలి. 2). ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి. 3) సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలి. 4) ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ చేయాలి. 5) ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. 6) మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు మంజూరు చేయాలి.7) ఏ జిల్లాలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఆ జిల్లాలోనే డిప్యూటేషన్లు, మరియు ట్రాన్స్ఫర్లు కల్పించాలి.ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల రాష్ట్ర నాయకులు ఎం.డి. రుక్మొద్దీన్, జిల్లా నాయకులు ప్రవీణ్, సుదర్శన్, వినోద్, నరేష్, రాకేష్, రహమాన్, విజయ్, సందీప్ కుమార్, శిరీష, జ్యోతి కిరణ్, జ్యోతి,సాంబయ్య, పాల్గొన్నారు.




# ఐకెపి కేంద్రాల ప్రారంభించిన వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 6*

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా..ఈ రోజు రాయపర్తి మండలం జగన్నాథ్ పల్లి,,బాలు నాయక్ తండా, వెంకటేశ్వర పల్లి,సన్నూర్ మురిపిరాల ఎండుకే కిష్టాపురం పోతిరెడ్డిపల్లి కాట్రపల్లి వాంకుడోత్ తండా గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించినా..వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి గారుఈ సందర్భంగా సరికొండ కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ..నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఆయన కోరారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో..ఏపీఎం రవీందర్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,మండల ముఖ్య నాయకులు,రైతులు,రైతు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*ధర్మసాగర్ నవంబర్ 6 (ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సరస్వతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సిసి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మహిళలకు పలు సూచనలు చేశారు. రైతులకు పాడి క్లీనర్స్ మాయిశ్చర్ మీటర్ వెయింగ్ మిషన్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని రైతుల నుండి ధాన్యాన్ని సేకరించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు అందించే సేవలను వివరించారు. రైతులు ధాన్యం విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు తేమ 17 శాతం లోపు ఉండేలా చూడాలన్నారు. అప్పుడే గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకధాన్యానికి క్వింటాకు 2389 రూపాయలు 500 బోనస్ తో కలిపి ఇస్తుందని సాధారణ రకానికి 2369 రూపాయలు చెల్లిస్తుందని రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు ప్రసన్న సభ్యులు తోకల లక్ష్మి అరుణ కల్పన రాధిక హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేవునూర్ లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*ధర్మసాగర్ నవంబర్ 6 (ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామం మణికంఠ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సిసి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మహిళలకు పలు సూచనలు చేశారు. రైతులకు పాడి క్లీనర్స్ మాయిశ్చర్ మీటర్ వెయింగ్ మిషన్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని రైతుల నుండి ధాన్యాన్ని సేకరించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు అందించే సేవలను వివరించారు. రైతులు ధాన్యం విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు తేమ 17 శాతం లోపు ఉండేలా చూడాలన్నారు. అప్పుడే గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకధాన్యానికి క్వింటాకు 2389 రూపాయలు 500 బోనస్ తో కలిపి ఇస్తుందని సాధారణ రకానికి 2369 రూపాయలు చెల్లిస్తుందని రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివోఏ అనిత వివో అధ్యక్షురాలు పద్మ సభ్యులు సంధ్య అనిత అనూష రేష్మ అజీర హమాలీలు రైతులు మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్టేడియంలో పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలి

### జే.ఎన్.ఎస్ స్టేడియంలో ఆర్మీ అగ్నివీర్ నేపథ్యం పనుల పరిశీలనగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణివరంగల్ సిటీ

నవంబర్ 6 ప్రభాతవార్త జే ఎన్ ఎస్ స్టేడియంలో బల్దియా చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం జే ఎన్ ఎస్ స్టేడియం తో పాటు 49 వ డివిజన్ లలో వరద ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలలో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా జే.ఎన్.ఎస్ స్టేడియంలో బల్దియా తరపున స్టేడియంలో ఫ్లోరింగ్ లైటింగ్ గ్రావెల్ పనులను పూర్తి చేయాలని ఆర్మీ అగ్నివీర్ ర్యాలీని దృష్టిలో ఉంచుకొని వసతులను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. 49వ డివిజన్ లోని ప్రగతి నగర్ రామకృష్ణ కాలనీ తార గార్డెన్ ప్రాంతాలు ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ లో శాశ్వత ప్రతిపాదికన భవిష్యత్తులో



మంపునకు గురికాకుండా నాలాలను నిర్మించడం ఎప్పటికపుడు డ్రైన్ లలో చెత్త లేకుండా తొలగించి వరద ప్రభావానికి దెబ్బతిన్న అంతర్గత రోడ్ల కు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి, డి వై.ఎస్.ఓ అశోక్, ఆర్మీ మేజర్ గురుదయాల్ సింగ్ ఈ.ఈ లు రవి కుమార్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ సారంగం సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ లు విజయ లక్ష్మీ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు




## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

*పర్వతగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త*



విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని జులై 2023 నుండి రావాల్సిన పిఆర్‌సి ఇంత వరకు అమలు చేయకపోవడం శోచనీయమని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ అన్నారు. టీపీటీఎఫ్ పర్వతగిరి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి పాఠశాలల, టీచర్ల సమస్యలను సేకరించారు. ఈ సందర్భంగా గోపనపల్లి, కొంకపాక, చౌటపల్లి, అనంతారం, సోమారం, గుంటూరు పల్లి, రోళ్లకల్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో అశోక్ మాట్లాడుతూ ఇప్పటికే వివిధ రకాల యాజమాన్యాల కింద నడుస్తున్న పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయకుండా కొత్త కొత్త పేర్లతో మరికొన్ని బడుల ఏర్పాటుకు నిర్ణయించడం సహేతుకం కాదని అన్నారు. టీచర్లు విద్యాబోధన మీద పూర్తి శ్రద్ధ పెట్టే పరిస్థితి లేకుండా నిత్యం సమస్యల్లో ముంచెత్తుతుందని అన్నారు. నివేదికలు, సర్వేలు, ఆన్లైన్ పనులతో బోధనేతర పనుల్లో నిమగ్నమవ్వాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, అనారోగ్య సమస్యల ఖర్చుల కొరకు టీచర్లు తాము ప్రావిడెంట్ ఫండ్ లో దాచుకున్న డబ్బును తీసుకోవడానికి కూడా సంవత్సరాల కాలం పడుతుందని అన్నారు. పెండింగ్ బిల్లులన్నింటిని ఏక మొత్తంగా చెల్లించి ఇక మీద ఎప్పటికప్పుడే చెల్లిస్తామన్న హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల కొరకు నెలకు 700 కోట్ల చొప్పున విడుదల చేస్తామన్న చర్చల హామీ కూడా బుట్ట దాఖలు అయ్యిందని అన్నారు. వృద్ధాప్యంలో బ్రతుకు భరోసా లేకుండా చేస్తున్న సీపీఎస్ రద్దు, కెజిబివి టీచర్ల రెగ్యులరైజ్, డీఏ ల విడుదల, పిఆర్సీ అమలు హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. సురేష్ బాబు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిండి మల్లిఖార్జున్,దోరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

### డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్

*వరంగల్ సిటీ నవంబర్ 6ప్రభాతవార్త*

వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపురం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నర్సంపేటలో పర్యటించారు. అసంక్రమిత సంక్రమిత వ్యాధుల పైన అవగాహన కల్పించారు. అసంక్రమిత వ్యాధులు హైపర్ టెన్షన్ మధుమేహం క్యాన్సర్ గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ప్రజలు ఆరోగ్య అలవాట్లను పాటిస్తూ వ్యాధుల నిర్ధారణ అయిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలతో తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. ఒక్కసారి ఈ వ్యాధులు వ్యాపిస్తే నిరంతరము డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షలు చికిత్సలు తీసుకొని వ్యాధులు ఎక్కువగా కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. వర్షాల వలన వ్యాప్తి చెంది వ్యాధులు మలేరియా ఫైలేరియా చికెన్ గునియా మెదడువాపు డెంగ్యూ తీవ్రమైన నీళ్ల విరోచనాలు వస్తే



వాటిని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలతో చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ పరిశుభ్రమైన నీటిని ఆహారమును మాత్రమే తీసుకొని వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతరము ప్రజల ఆరోగ్య అవసరాలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత, ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి
### -దళారులను ఆశ్రయించి మోసపోవద్దు
### -జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాస్ ఎంపీ ఓ శేషు

*పర్వతగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త*



రైతులకు మార్కెట్ సౌకర్యాలను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాసు, పర్వతగిరి ఎంపీ ఓ. శేషు ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని చౌటపల్లి, సోమారం, ఏనుగల్లు, చింత నెక్కొండ దౌలత్ నగర్ గ్రామాల్లో సెర్ప్ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రతి రైతు నాణ్యతా ప్రమాణాలను పాటించి గిట్టుబాటు ధర పొందాలని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గడ్డి, తాలు మట్టి ఇసుక లేకుండా, ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసిన ధాన్యాన్ని తీసుకొని వచ్చి తేమ 17 శాతం ఉండే విధంగా ప్రతి రైతు సహకరించాలని తద్వారా నిర్వాహకులకు రైతులకు మిల్లర్ల నుండి ఎలాంటి సమస్యలు ఉండవని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు రజిత ఏపిఎం రాజీర్, మండల సమైక్య అధ్యక్షురాలు స్వప్న, సెర్ప్ సీసీలు కొమురయ్య సుధాకర్ శ్యాసన్, దేవేంద్ర, సీఈఓ శ్రీనివాస్ ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, జీపిఓలు సెంటర్ ఇన్చార్జీలు వివో ప్రతినిధులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రైతు సమన్వయ సమితి సభ్యులు, పాక్స్ డైరెక్టర్లు విభిన్న పార్టీల నాయకులు రైతులు రాజబోయిన శ్రీనివాస్ మట్టపల్లి వెంకన్న మాధవరావు గోపాలరావు ఆగయ్య తోట స్వామి రత్నాకర్ రావు కట్టమల్లు మల్లేష్ సాయిలు మహిళలు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఎఫ్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో చోటు

*పర్వతగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో ఆర్డిఎఫ్ఆర్చరీ అకాడమీ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచినట్లు ఆర్ఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ అడేపు జనార్ధన్ పేర్కొన్నారు. మొత్తం ఏడు ర్యాంకులను దక్కించుకోవడంతో పాటు, జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు తెలంగాణ కార్యదర్శి ఐలయ్య పర్యవేక్షణలో విజయవంతమయ్యాయి. అండర్17 బాలుర విభాగంలో బి. వినయ్ మొదటి ర్యాంక్ సాధించగా, బి. అశ్వత్ మూడవ ర్యాంక్ పొందాడు.అండర్17 బాలికల విభాగంలో బి. మనస రెండవ ర్యాంక్ దక్కించుకుంది.అండర్19 కేటగిరీలో పి. వినయ్ మరియు బి. టింకేలు మొదటి స్థానాలు సాధించగా, ఎం. అజయ్, పి. ఉషారాణిలు మూడవ స్థానాల్లో నిలిచారు.రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాలు దక్కించుకున్న ఈ ఏడుగురు విద్యార్థులు త్వరలో మణిపూర్‌లో జరగనున్న జాతీయస్థాయి ఆర్చరీ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

విద్యార్థుల విజయానికి వారి కోచ్ బండారి భరత్ పర్యవేక్షణ, కఠోర శిక్షణ కీలకం అని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా, కళాశాల ప్రిన్సిపాల్ అడేపు జనార్ధన్ , కల్లెడ స్కూల్ హెడ్ మాస్టర్ కే శ్రీనివాస్, ఇతర అధ్యాపక బృందం విజేత విద్యార్థులను, కోచ్ బండారి భరత్‌ని ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయిలో కూడా గొప్ప విజయాలు సాధించి కళాశాలకు, రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.

## మేమెంతో మాకంతా వాటాకై పోరుయుద్ధమే

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 6 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ జేఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మామిడి శెట్టి నాగరాజు పటేల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా బీసీల మౌన దీక్ష ఎస్.డి.ఎల్.సి కేంద్రంలోని పూలే దంపతుల విగ్రహాల ముందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ మేమెంతో మాకంత వాటాకై పోరు యుద్ధం చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్నబీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్ర గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న బీసీల42శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై సంతకం పెట్టించి ఆ తర్వాత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మౌనదీక్షలో కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ గౌరవ ప్రధాన సలహాదారుడు డాక్టర్ శేషు, అధ్యక్షులు డా.గడ్డం కృష్ణ, డా.శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సతీష్, డాక్టర్ సాదురాజేష్, డాక్టర్ నాగయ్యగౌడ్, బీసీ టీచర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, తాళ్లపల్లి నరేష్, మల్లన్న, బొట్ల మనోహర్, డా.సుధాకర్, బిసి విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షులు సుమన్, బీసీ విద్యార్థి సంఘంనాయకులు అజయ్, రాజశేఖర్ శివకుమార్, శ్రీకాంత్ గౌడ్, బీసీ అధ్యాపకులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేద మహిళల ఆర్థిక అభ్యున్నతికై స్త్రీ నిధి

### - క్రెడిట్ ప్లాన్‌మీద ప్రత్యేక దృష్టిపెట్టాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్త్రీ నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ పనితీరు, ఆర్థిక ప్రణాళికలు, రుణాల పంపిణీ మీద జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గురువారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రివ్యూ నిర్వహించారు. ముందుగా స్త్రీ నిధి క్రెడిట్ ప్లాన్ మీద రివ్యూ చేస్తూ బ్యాంకు లింకేజి రుణాలకు సంబందించి ఎస్‌హెచ్‌జీ సంఘాలు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్‌హెచ్‌జీలో కొత్త సభ్యులను చేర్చుకోవాలని, ప్రతి మంగళవారం, శనివారం రికవరీడే గా పెట్టుకోని వచ్చే మార్చ్ 2026 వరకు జిల్లాలో ఎన్‌పీఏ లేకుండా స్త్రీనిధిలో బ్యాంకు లింకేజి, సామజిక పెట్టిబడి నిధిలో ఎలాంటి డ్యూలేకుండా చూడాలన్నారు. క్లస్టర్ స్థాయిలో, బ్యాంకు లెవల్‌లో మీటింగ్ పెట్టుకోని లోన్ రికవరీ మీద రివ్యూ చేయాలన్నారు. నిధులను దుర్వినియోగం చేసినట్లు సోషల్ అడిట్‌లో తెలీతే అట్టి వారికి నోటిస్‌లు ఇచ్చి 15రోజుల లోగ లోన్‌రికవరీ చేయాలన్నారు. లోన్ భీమా, ప్రమాద భీమాకి సంబందించిన పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓలు, ఏపీఎంలు సమన్వయంగా పనిచేసి నెలకి ఒకసారి సమావేశాన్ని పెట్టుకొని జిల్లాను రాష్ట్రస్థాయిలో ఎన్‌పీఏ లేని ఆదర్శ జిల్లాగా మార్చాలన్నారు. మండలానికి ఒకఇటుకల తయారీ, సెంట్రింగ్, పరిశ్రమను ఏర్పాటు చేయాలన్నారు. ఉల్లాస్, టాస్ కార్యక్రమంలో భాగంగా నమోదు అయిన ప్రతి ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు పరీక్షలలో ఉత్తీర్ణత అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో 50వనితా టీస్టాల్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ వసంత, ఏపీడీ నూరోద్దీన్, స్త్రీ నిధి డైరెక్టర్ భాగ్యలక్ష్మీ, స్త్రీనిధి ఆర్ఎం నిర్మల, ఎంపీడీఓలు, ఏపిఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

జనగామ టౌన్, నవంబరు 6 ప్రభాతవార్త :

బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని నిరసన వ్యక్తంచేసిన వారిని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా భారతీయ జనతాపార్టీ జనగామ రూరల్, మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం జనగామ పట్టణంలోని ఆర్అండ్ బి గెస్ట్‌హౌస్‌వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.



ఈసందర్భంగా దిష్టిబొమ్మ దగ్ధంచేసేందుకు బీజేపీ నాయకులు చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నాకూడా దిష్టిబొమ్మ దగ్ధంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన గానుగు పహాడ్, చీటకోడూరు గ్రామాల వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టి పూర్తి చేయాలని, అదేవిధంగా బ్రిడ్జి నిర్మాణాలను పూర్తిచేయాలని ఉద్యమాలు చేసిన యువకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం జరిగిందని వారిని వెంటనే బేషరతుగా ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనగామ పట్టణ, మండల బీజేపీ, బీజెవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలు నేరాలపై అవగాహన

తరిగొప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :

సైబర్ నేరాలపై ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ మండల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ కాసర్ల రాజయ్య మాట్లాడుతూ ఈ ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞాన కాలంలో ప్రజలలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్ల మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఆన్లైన్ గేమ్స్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటి వాటి జోలికిపోకుండా జాగ్రత్తలు వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. ఎవరైనా తమ బ్యాంక్ ఖాతా నుండి తమకి తెలియకుండా డబ్బులు కోల్పోతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా 100లకు ఫోన్ చేసి పోలీసు యంత్రాంగ సేవలు పొందాలని ఆయన కోరారు.







## విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలి

### - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

బచ్చన్నపేట, నవంబరు 6 ప్రభాతవార్త :

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్ అన్నారు. గురువారం అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ బచ్చన్నపేట మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని, స్థానిక ప్రాథమిక పాఠశాల, పోచన్నపేట ప్రాథమిక పాఠశాలని సందర్శించారు. ఈసందర్భంగా కస్తూర్బా పాఠశాలలో జరుగుతున్న భవన నిర్మాణాన్ని పరిశీలించి ఇంకా చేయవలసిన పనులను గురించి సలహాలు సూచనలు ఇంజనీరింగ్ విభాగానికి, కాంట్రాక్టర్కు సూచించారు. అదేవిధంగా పాఠశాలలోని వంటశాలను సందర్శించి పరిశుభ్రత మొదలగు విషయాలపై వంట సామాగ్రి ఆహార వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో అసౌకర్యంగా ఉన్న తరగతి గదులను ఉపయోగించరాదని వాటికి బదులుగా ఎదురుగా ఉన్నటువంటి గదులను ఉపయోగించాలని సూచించారు. అందులో పనిచేస్తున్న అంగన్వాడి సెంటర్‌ను ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఖాళీ చేయించాలని ఎంపీడీవో ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల పోచన్నపేటను సందర్శించారు. అక్కడ పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరకు పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా వాల్ పెయింటింగ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్‌రెడ్డి, ఎంపివో వెంకట మల్లికార్జున్, ప్రిన్సిపాల్ గీత తదితరులు పాల్గొన్నారు.





## స్కాలర్షిప్‌లు విడుదల చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

జనగామ టౌన్, నవంబరు 6 ప్రభాతవార్త :

నిరుపేద విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఏబీవీపీ నాయకులు తోట హృతిక్‌సాయి అన్నారు. గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జనగామ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూపార్క్ వద్ద నగర కార్యదర్శి దేశగాని సాయి అధ్యక్షతన పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో తోట హృతిక్ సాయి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా పేద నిరుపేద విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. డిగ్రీ, బీటెక్ కళాశాలలు రియంబర్స్మెంట్ రాక నడిపించే పరిస్థితి లేక మూత వేసినందుకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా కళాశాలలన్నింటిపై విచారణ చేయాలని కుట్ర పొందుతుందని, అంతేకాకుండా స్కాలర్షిప్రియెంబర్ విడుదల చేస్తామని చెప్తూ విచారణ జరుపుతున్నామని ఉత్తి మాటలు చెబుతూ పబ్బం గడుపుతుందన్నారు.



ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఒకేసారి మొత్తం విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి వెనుకడుగు వేసేది లేదన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి దేశగానిసాయి, దుర్గాప్రసాద్, రోహిత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

గ్యారెంటీలను అమలు చేసి పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తాజా మాజీ ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య గౌడ్ అన్నారు. గురువారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ముగ్దుంపురం 11వ వార్డులో సన్న బియ్యంసంచుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు, కాంగ్రెస్ పార్టీపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా రైతు వ్యతిరేక చట్టాలను చేస్తూ, బీసీలకు అవసరమైన 42 శాతం రిజర్వేషన్ పై డబల్ గేమ్ ఆడుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరములు అధికారంలో ఉండి, బంగారు తెలంగాణ పేరుతో లక్షల కోట్ల అప్పులు తెచ్చి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, కెసిఆర్ కుటుంబం మాత్రం కోట్లాది రూపాయల సంపాదన కూడగట్టుకున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారంగా ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తున్నాం. రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మిస్తున్నాం. ఇల్లు ఉన్న ప్రతి ఇంటికి గృహజ్యోతికి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నాం.

రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులకు రైతుబంధు ఇస్తున్నాం. రైతులకు వరి పంట క్రింద 500 రూపాయల బోనస్ కూడా ఇస్తున్నాం. రైతులకు భూభారతి పేరుతో పట్టాలు లేని వారికి పట్టాలు ఇస్తున్నాం. భూ సమస్యలను పరిష్కరిస్తున్నాం. మహాలక్ష్మి ౖ పథకం కింద మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ ఇస్తున్నాం. మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. అతి త్వరలో ఎప్పుడెప్పుడా అని చూస్తున్న చేయూత పథకం కింద వృద్ధులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు, గీతా కార్మికులకు, ఒంటరి మహిళలకు మరియు వికలాంగులకు ఎన్నికల్లో హామీ ప్రకారంగా 4000 రూపాయలు, 6000 రూపాయలు పింఛన్లు పెంచి ఇస్తాం. మహాలక్ష్మి ౖ పథకం కింద మహిళలకు 2500 రూపాయలు కూడా ఇస్తామన్నారు. పింఛన్లు లేటు కావడానికి కారణం కేసీఆర్ చేసిన అప్పుల వల్లనే తప్ప మరొకటి కాదని చెప్పి ప్రజలకు గుర్తు చేస్తున్నాం. ప్రజలందరూ ప్రస్తుత



పరిస్థితులను అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాయపూరి మల్లికాంబ, కోల సావిత్రి, చందావత్ బద్రు నాయక్, హనుమకొండ మహేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు వరంగంటి కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఇస్లావత్ నరాన్, సానపల్లి నవీన్, మాజీ ఎంపీటీసీ అర్షణపెల్లి వెంకటేశ్వరరావు, మాజీ వార్డు సభ్యులు గన్నోజు రవీంద్ర చారి, పల్లకొండ రమేష్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఇస్లావత్ నరాన్, శావనపల్లి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల మల్లారెడ్డి, కోల రవికుమార్, అల్లి అశోక్, చల్ల శ్రీనివాసరెడ్డి, బాదం ప్రభాకర్, వాసూరి మల్లేశం, గాదె శ్రీధర్, కోల కుమారస్వామి, ఆకులపల్లి రేవంత్ రెడ్డి, ఇస్లావత్ రాములు, ఇస్లావత్ సాంబయ్య, కున్సోత్ సాంబయ్య, గ్రామ ప్రజలు మరియు రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించి విద్యార్థులకు తోడ్పాటు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. గురువారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని నిరసన తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్‌లు దాదాపు 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం తన ఎన్నికా ప్రణాళికల్లో (మానిఫెస్టో) స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, ఈ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో పూర్తి అశ్రద్ధ చూపుతుందన్నారు. ఈ ఆలస్యం వల్ల విద్యార్థులు భారీ మొత్తాల్లో ఫీజు రుణాల్లో చిక్కుకుని, చదువు ఆపివేసే పరిస్థితికి దిగబడ్డారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీలను మోసం చేయడమే కాక, విద్యార్థుల భవిష్యత్తును బెదిరించే చర్య అని అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ పై అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయడం లేదని అన్నారు. విద్యార్థుల పైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు అదే విదంగా ఒక వైపు ప్రైవేట్ కాలేజీ లు స్కాలర్షిప్ల కోసం బంద్ నిర్వాహిస్తుంటే మరోపక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలపై విజిలెన్స్ దాడులు నిర్వాహిస్తు ప్రైవేట్ కళాశాల యజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయిస్తు వేదిస్తున్నా పరిస్తితి ఉంది . విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు




విద్యా సంస్థల యాజమాన్యం డబ్బులు కడితేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలాను అడ్డుకుంటామని అన్నారు భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మోనిక, స్పందన, రచన, పూజిత, మోహన్ చందు రాజకుమార్ ఆకాష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం ఇవ్వాలి

## -ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి, పెద్దారపు రమేష్

నర్సంపేట, నవంబర్ 6 ,ప్రభాతవార్త



అధిక వర్షాలు, మోంథా తుఫాన్, యూరియా కొరతలతో పంటలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతులకు పంట రుణాలు చెల్లించాలని సొసైటీలు, బ్యాంకులు నోటీసులు ఇవ్వడం దారుణమని తక్షణమే అట్టి నోటీసులను ఉపసంహరించుకొని పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతుల వ్యవసాయం అధిక వర్షాలు యూరియా కొరతతో అస్తవ్యస్తంగా మారిందని, పంటల దిగుబడి తగ్గిందని ఈ క్రమంలో అరాకొరనైనా పంటలు చేతికి వచ్చే దశలో మోంథా తుఫాన్ తో ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారిందని, జిల్లాలో సుమారు లక్షా 50 వేల ఎకరాలలో పత్తి మొక్కజొన్న వరి తదితర పంటలు చేతికి వచ్చే దశలో కోల్పోయారని దాంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అయినా ఇంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను తక్షణమే ఆదుకునే చర్యలు చేపట్టక పోవడం విడ్డూరంగా ఉందని పైగా రైతులు తీసుకున్న పంట రుణాలను చెల్లించమని ప్రాథమిక సహకార సంఘాలు బ్యాంకులు నోటీసులు ఇస్తూ రైతులపై ఒత్తిడి తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించిన అన్నదాతలకు ప్రకృతి, ప్రభుత్వాలు సహకరించని పరిస్థితుల్లో ఆత్మహత్యలే శరణ్యంగా భావించే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగం మనో ధైర్యంతో వ్యవసాయాన్ని రక్షి ంచుకునే విధంగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే విధంగా సత్వర చర్యలు చేపట్టాలని పంట రుణాలు చెల్లించాలని ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని, పంట రుణాలను రీ షెడ్యూల్ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మోంథా తుఫాన్ తో తీవ్రంగా నష్టపోయిన వరంగల్ జిల్లా ప్రజలను ఆదుకునేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని జిల్లా మంత్రి సురేఖ నర్సంపేట వర్ధన్నపేట పరకాల ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించి జిల్లా ప్రజల అభివృద్ధిపై వారికున్న చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న డివిజన్ సహా య కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయ కులు జన్ను రమేష్ ముగ్రి శ్రీను పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

### మల్లి కార్జునస్వామిని దర్శించికున్న నాయకులు

చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లి కార్జున స్వామిని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దర్శిం చుకున్నారు. శ్రీ శైలం సందర్శించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అద్యక్షుడు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నర్సంపేట నల్ల బెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు గజ్జి రాజు, వైనాల అశోక్, నాయకులు పాలయి రవికుమార్, మాధవరెడ్డి బైరీ మురళి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### వాహనాదారులు నిబంధనలు పాటించాలి

నర్సంపేట,నవంబర్ 6,ప్రభాతవార్త



ప్రతి ఒక్క వాహన దారుడు రోడ్డు భద్రతా నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలని సీఐ రఘుపతి రెడ్డి సూచించారు. గురువారం నర్సంపేట బస్టాండు సెంటర్ లో చేసిన వాహన తనికిలలో బాగంగా నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 11 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. నర్సంపేట పట్టణంలో నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కటిన చర్యలు తీసుకోబడతాయని సూచించారు.

### ఫీజురియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరి చేయాలని నర్సంపేటలో ఆయా కళాశాలలు 4వ రోజు బంద్‌లో పాల్గొన్నాయి. గురువారం శాసన సభ్యుడు దొంతి మాధవ రెడ్డిని కలిసి వారికి వినతిపత్రం సమర్పించారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న కళాశాలల ను ప్రభుత్వం ఆదుకోవాలి అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఉపకారవేతనాలు అందించాలని యాజమాన్యాలు డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని వారిని కోరినారు. వినతిపత్రం సమర్పించిన యాజమాన్యాలు సిద్ధార్థ కళాశాల చైర్మన్ గోగుల ప్రభాకర్ రెడ్డి, ఆచార్య కళాశాల నుండి జీజుల సాగర్, బాలాజి మహిళా కళాశాల నుండి బోనగని రవీందర్, మాతృశ్రీ కళాశాల నుండి తిరుపతి, సిద్ధార్థ ప్రిన్సిపల్ పరమేశ్వర్, అధ్యాపకులు మల్లేశం, ప్రవీణ్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నష్టపోయిన పంటల సర్వే త్వరితగతిన పూర్తిచేయాలి

ఖానాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త



ఇటీవల తుఫాను కారణంగా పంటనష్ట సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి కే. అనురాధ అన్నారు. గురువారం ఖానాపూర్, అయినపల్లి గ్రామాల్లో పంట నష్టపోయిన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. పంట నష్టపోయిన రైతుల పొలాల సర్వే త్వరగా పూర్తిచేయాలని వారి యొక్క వివరాలను యాప్‌లో వెంటనే నమోదు చేయాలని ఏఈఓ లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు సర్వే, నష్టపోయిన రైతుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే. దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి చందన, వ్యవసాయ విస్తరణ అధికారి రాజకుమార్‌లు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలమైన గుర్తింపు సంఘం

**భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త**

కార్మిక సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పసునుటి రాజేందర్ ఆరోపించారు. భూపాలపల్లిలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో కేంద్ర కమిటీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సింగరేణి కార్మికుల ఉసురు పోసుకుంటున్న గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, తన ఘోర వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడు ఖిరాజకీయ జోక్యంఖి అనే పాత పాచిపట్టిన రికార్డును ప్లే చేస్తోందని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ పసునూటీ రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. ఆయన మాట్లా డుతూ, మెడికల్ ఇన్వాలిడేషన్, డిపెండెంట్లకు నియామక పత్రాలు, సొంతింటి పథకం, ఐటీ అలవెన్సులపై పన్ను భారం, ఓసీల నిర్వహణ, ఉద్యోగుల పదోన్నతులు వంటి పది కీలక డిమాండ్లు మరియు కార్మికులకు నష్టం కలిగించే నూతన సర్క్యులర్స్ ఏ ఒక్కటైనా రాజకీయ డిమాండా? అని ఏఐటీయూసీని సూటిగా ప్రశ్నించారు. ఈ డిమాండ్లు వేలాది కార్మికులు, వారి కుటుంబాల జీవితాలకు సంబంధించినవి. వీటిని సాధించ డంలో విఫలమై, కేవలం ఒక ఖినామమాత్రపు మెమోరాండంఖి ఇచ్చి చేతులు దులుపుకున్న ఏఐటీయూసీ, ఇతరులు ప్రశ్నిస్తే మాత్రం ఖిరాజకీయ జోక్యంఖి అంటూ కార్మికులను తప్పుదారి పట్టిస్తోందని ఆయన మండిపడ్డారు. రాజకీయ జోక్యం అంటే ఏమిటి? కార్మికుల హక్కులను, వారి భవిష్యత్తును కాలరాస్తున్న యాజమాన్యం నిర్ణయాలకు వత్తాసు పలకడం రాజకీయ జోక్యం కాదా? అని రాజేందర్ గారు నిలదీశారు. "నిజమైన రాజకీయ జోక్యం ఎవరిదో




సింగరేణి కార్మికులకు తెలుసు, ఏఐటీయూసీ అనుబంధ సీపీఐ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకు రావడంలో, కార్మికుల కీలక డిమాండ్లను పరిష్కరించడంలో వారు పూర్తిగా విఫలమై వారి సొంత లావాదేవీలు చేసుకుంటూ రాజకీయ జోక్యాన్ని పెంచుకుంటూ, కార్మికుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయలేని అసమర్థత వారిది" అని ఆయన తీవ్రంగా విమ ర్శించారు. "మా ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉన్న పార్టీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో అధికారంలో ఉంది. అందుకే మేం గట్టిగా చెబుతున్నాం. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం జోక్యం చేసుకుంటుంది! కార్మిక సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే మా ప్రభుత్వం, మెడికల్ ఇన్వాలిడేషన్, ఐటీ అలవెన్సులపై పన్ను భారం, సొంతింటి పథకం వంటి ముఖ్య డిమాండ్లను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటుంది. అసమర్థ గుర్తింపు సంఘంతో కాకుండా, నేరుగా ప్రభుత్వ జోక్యం ద్వారానే కార్మికులకు న్యాయం జరుగుతుంది. కార్మిక సమస్యలపై గళమెత్తడం అనేది రాజకీయం కాదు, అది కార్మిక సంఘం యొక్క కనీస ధర్మం. అందుకే, ఏఐటీయూసీ తన వైఫల్యాన్ని, చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై నిందలు వేయడం మానుకోవాలని, లేదంటే సింగరేణి కార్మికులు ఈ నకిలీ కార్మిక నేతలను తరిమికొట్టే రోజు దగ్గర్లోనే ఉందని ఐఎన్‌టీయూసీ హెచ్చరించింది" అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా, కార్మికుల క్రమశిక్షణ చర్యలకు సంబంధించిన 150 మస్టర్ల సర్క్యులర్ గుర్తింపు సంఘానికి తెలియకుండా, ఏఐటీయూసీ అనుమతి లేదా కనీస అవగాహన లేకుండా ఎలా వచ్చిందో ఏఐటీయూసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూగర్భంలో 150, ఉపరితలంలో 200 మస్టర్లు అనే దారుణమైన నిబంధన వచ్చినప్పుడు మౌనం వహించి, ఇప్పుడు ఆ సర్క్యులర్‌ను రద్దు చేయాలని తామే డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించడం ఏఐటీయూసీ నటనా చాతుర్యానికి పరాకాష్ట అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య, రఘుపతి రెడ్డి, బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు వేణుగోపాల్ యాదవ్, సమ్మిరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు శేషరత్నం, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ చక్రపాణి, సెంట్రల్ సెక్రటరీలు సదయ్య, నేరెడ్ల సంపత్, రాజేష్ ఠాకూర్, రాజీ రెడ్డి బ్రాంచ్ సెక్రటరీలు బొడ్డు అశోక్, హుస్సేన్, రమేష్, శంకర్, రవి కిరణ్, నవీన్ కుమార్, బండి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత జయంతి వేడుకలను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్




**భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న పార్టీ, వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దేశంలోనే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ముగింపు ఉత్సవాలు డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభ జయప్రదం కోసం సిపిఐ జాతా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని. ఈ సిపిఐ జాత నవంబర్ 19న భూపాలపల్లికి రావడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన ఆందోళన పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజా, కార్మిక సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరగా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని, నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ కారిడార్ ఓపెన్ చేయాలని, జిల్లా అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని కోరారు. శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే సిపిఐ జాత, ముగింపు శత జయంతి ఉత్సవాలను ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురుజపల్లి సుధాకర్ రెడ్డి, సోతుకు. ప్రవీణ్ కుమార్, ఎండి అస్లం, మల్లయ్య, శ్రీనివాస్, రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు విధులకు తప్పకుండా హాజరు కావాలి



**భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త** సింగరేణి యాజమాన్యం నిబంధన ప్రకారం ప్రతి కార్మికుడు విధులకు సక్రమంగా హాజరు కావాలని కేటీకే ఒకటవ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 వ గని ఆవరణలో గురువారం గని మేనేజర్ మాచర్ల రమేష్, సంక్షేమ అధికారి ఎలిగేటి సందీప్ కుమార్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు దోర్నాల తిరుపతి, గట్టు రాజు సమక్షంలో గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెంట్ మాట్లా డుతూ సింగరేణి సంస్థలు ఉద్యోగం ఉండటం అదృష్టంగా భావించడంతో పాటు కుటుంబ పోషణ నిమిత్తం తప్పనిసరి పరిశీలనలో విధులకు హాజరుకావాలని కోరారు. సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని కార్మికులు తప్పనిసరిగా రక్షణతో కూడిన విధులను నిర్వహించాలని కోరారు. భూగర్భ గనులలో మాస్టర్లు 150 కన్నా తక్కువగా ఉన్న పక్షంలో కంపెనీ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.




# మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిటీ స్కాన్ యంత్రం దోహదపడుతుంది

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో సిటీ స్కాన్ యంత్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కీలకమని, ప్రత్యేకంగా ప్రమాదాలు, అత్యవసర వైద్య చికిత్స, నిపుణుల నిర్ధారణకు ఇది చాలా ఉపయోగకరమని తెలిపారు. గురువారం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఈసీఐఎల్ ) సంస్థ తమ సీఎస్ఆర్ నిధుల నుండి ఆధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతీక్ కుమార్ చక్రవర్తి, డిప్యూటీ మేనేజర్లు డాక్టర్ పి. వేణుబాబు, సునీల్ కుమార్, ఆసుపత్రి సూప రింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా కలెక్టర్ జన్మదిన వేడుకలు

### ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జన్మదినం సందర్భంగా గురువారం వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, సేవలు, పరిపాలనలో కలెక్టర్ రాహుల్ శర్మ చూపుతున్న కృషి, శ్రద్ధ, ప్రజల పట్ల చూపుతున్న సేవాభావం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు

**భూపాలపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణం లో నేషనల్ హైవే 353సి పై ఉన్న డివైడర్‌లపై ఏ రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు లేదా ఇతర ఏ సంస్థలు అయినా జెండా గద్దెలను నిర్మించి, జెండాలు ఎగరవెయ్యడం గాని లేక ఏదేని కార్యక్రమాలు నిర్వహించడం గాని చేయరాదు. నేషనల్ హైవే 353సి పై ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో , మరియు ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండే ఉద్దేశ్యంతో తీసుకున్న నిర్ణయం అని ఆయన తెలిపారు.¸భూపాలపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయడానికి పోలీసులు కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా హైవే పై సిగ్నల్ లైట్లు, సీసీ కెమెరాలు, మరియు స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేసే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ప్రజలు, వివిద పార్టీ నాయకులు, విద్యార్థి సంస్థలు, కార్మిక సంఘాలు అందరూ సహకరించి నేషనల్ హైవే 353ది పై డివైడర్ మీద ఎట్టి పరిస్థితుల్లోనూ జెండా గద్దెలు నిర్మించరాదని, జెండాలు ఎగురవెయ్యరాదని భూపాలపల్లి పట్టణ సీఐ డి. నరేష్ కుమార్ తెల్పినారు.

# బుగులోని జాతరలో సింగరేణి ఉద్యోగుల స్కౌట్స్ సేవలు

**భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త** భూపాలపల్లి సింగరేణి సంస్థకు చెందిన ఉద్యోగులు, స్కౌట్స్ !! గైడ్స్ సభ్యులు రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు లోని బుగులోని వేంకటేశ్వర స్వామి జరిగిన జాతరలో విశేష సేవలు అందించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు సకాలంలో సహాయం అందిస్తూ తమ సేవా భావాన్ని చాటారు. స్కౌట్స్ !! గైడ్స్ సభ్యులు జాతర ప్రాంగణంలో శ్రామిక సేవలు అందించారు. ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీటి పంపిణీ, వైద్య సహాయం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జాతరలో తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో కలిపారు. అదనంగా, జాతర ప్రాంగణంలో పరిశుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్కౌట్స్ సేవలను భక్తులకు అందించినందుకు ఉద్యోగులను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటు సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకరావాలని ఉద్యోగులకు సూచించారు.

# ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రభాగాన నిలుపాలి

## -జిల్లా వైద్యఆరోగ్య అధికారి రవిరాథోడ్

మహబూబాబాద్ నవంబర్6,ప్రభాతవార్త: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలుపాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని, తల్లుల సమావేశాల్లో సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని, దానికి తగ్గట్టుగా గర్భిణీలకు యోగా నేర్పించాలని అన్నారు. జిల్లాలో బయ్యారం, కొత్తగూడ, గూడూరు, దోర్నకల్, తొర్రూరు, దంతాలపల్లి, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల ప్రోత్సాహక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దగ్గర్లోని ఆరోగ్య సిబ్బంది గర్భిణీలను అట్టి కేంద్రాలకు తరలించి ప్రసవాలు చేయించాలన్నారు. అదేవిధంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధిగా తెమడ పరీక్ష నిర్వహించి పాజిటివ్ నిర్ధారణ అయితే పూర్తి చికిత్సను అందించాలని తెలిపారు. భారత ప్రభుత్వం క్షయరహిత సమాజమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించిందని, 2030నాటికి టీబీ ముక్తభారత్ అభియాన్



కార్యక్రమం ద్వారా ఈ వ్యాధి నుండి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలో టిబి రోగులు సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ క్షేత్రస్థాయి సిబ్బంది క్షయ నివారణలో పాలుపంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి డియంహెచ్‌వో సుధీర్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి సారంగం, డాక్టర్లు విజయ్‌కుమార్, శ్రావణ్ కుమార్, ప్రత్యూష, అధికారులు ప్రసాద్, రాజు, గీత, పురుషోత్తం, శారధ, రామకృష్ణ, స్వామి, నిలోహన, నీలిమాశ్వేత, అశోక్ తదితరులు పాల్గొన్నారురూర్, జిల్లా న్యాయపాలనాధికారి క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## వందశాతం సబ్సిడితో రాష్ట్ర ప్రభుత్వం చేపల పంపిణీ

చిన్నగూడూరు,నవంబర్5,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారుల కోసం ప్రవేశపెట్టిన ఉచిత చేపపిల్లల పథకం ద్వారా 2.35లక్షల చేపపిల్లలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మత్స్యకార సహకార సంఘంగ్రామ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారులు గంగన్ శివ, ప్రసాద్, శ్రీనివాస్,భాస్కర్, రమేష్, శ్రీనివాస్, సహదేవ్, ధనుంజయ, ఉపేందర్, శ్రీనివాస్, మల్లేశం, వీరభద్రం, వెంకన్న, ఉప్పలయ్య, రమేష్, వెంకన్న,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బాల రక్షా భవన్‌లో జువైనల్ జస్టిస్ బోర్డు ఏర్పాటు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన జస్టిస్ బోర్డు ప్రతి గురువారం బాలరక్ష భవన్‌లో విధులు నిర్వహిస్తుందని ఈ బోర్డుకు మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్ ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్‌గా ప్రతి గురువారం విధులు నిర్వహిస్తారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ 18సంవత్సరాల లోపు వయసు గల బాలలు నేరం చేసినట్లైతే వారిని నేరస్తులుగా కాకుండా చట్టంతో ఘర్షణ పడిన వారుగా గుర్తించి వారిని సాధారణ న్యాయస్థానాల్లో కాకుండా జువైనల్ జస్టిస్ బోర్డు ద్వారా విచారిస్తారన్నారు. ఇటువంటి బాలురకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి జస్టిస్ బోర్డు వద్దే ఐదుగురు న్యాయవాదులతో కూడిన న్యాయసహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 15న నిర్వహించే లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలని పోలీసులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి, అధనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, ఆర్డివో కృష్ణవేణి, డిఎస్పిలు తిరుపతిరావు, కృష్ణకి పాల్గొన్నారు.

## దాశరథి ఆశయాలకై పోరాడుదాం

చిన్నగూడూరు,నవంబర్5,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలకేంద్రంలో దాశరథి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తుల రమేష్ ఆధ్వర్యంలోదాశరథి విగ్రహానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు జంపాల చక్రధర్, తెలంగాణ ఉద్యమకారుడు చిత్తారి సోమన్న మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్యులు నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ సాయుధ పోరాటంలో నిజాంనావాబులకు, భూస్వాములకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేసి నిజాం పాలన తెలంగాణ విముక్తి కోసం పోరాటంచేసినటువంటి మహాకవి అంటూ స్మరించుకున్నారు. దాశరథి ఆశయాలకై పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో సుదగాని నగేష్,దాసరి శ్రీను, పట్ల కిరణ్, వెంకన్న, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి పోటీలకు ఇర్సులాపురం విద్యార్థులు

బయ్యారం,నవంబర్6,ప్రభాతవార్త:



ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన క్రీడా పోటీలను జిల్లాలోని కొత్తగూడ మండలంలో నిర్వహించారు. ఈ క్రీడల్లో ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల నుండి అండర్-17 విభాగంలో 18మంది ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ వాలు తెలిపారు. అండర్-17 వాలీబాల్ ఐదుగురు, అండర్-14వాలీబాల్ ఇద్దరు, అండర్-17 ఖోఖో ఇద్దరు, అండర్-14 కబడ్డి ఒక్కరు, అండర్ కబడ్డీ-17 ఇద్దరు, అండర్-17 కబడ్డిలో ఇదనదరు, అండర్-14కబడ్డి ఇద్దరు, క్యారమ్స్ ఇద్దరు, చెస్ ఇద్దరు మొత్తం 18మంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు ఎంపిక కావడానికి కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, వార్డెన్ లాలయ్య, పాఠశాల సిబ్బందిని అభినందించారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య

మహబూబాబాద్ టౌన్,నవంబర్6,ప్రభాతవార్త:



సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు సైబర్ జాగరుకత దివాస్ సందర్భంగా స్థానిక అనంతారం మోడల్ స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్ట్‌టైం జాబ్ మోసం, నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫాం, ఇతర ఆన్‌లైన్‌లో జరిగే మోసాలు, సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెంబర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై దీపిక, బ్లూకోర్టు సిబ్బంది ఈర్య, రాందాస్, ప్రిన్సిపల్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

గార్ల,నవంబర్5,ప్రభాతవార్త:



కార్తికపౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం తెల్లవారుజామున పట్టణంలోని శివాలయం,పుల్లూరు, మర్రిగూడెం గ్రామాల్లో శివాలయాలతో పాటు అన్ని గ్రామాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. మహిళలు కార్తీకదీపాలు వెలిగించి శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. కార్తికమాసాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల శివనామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి..

## కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కై వైద్యుల సలహాలు పాటించాలి

గార్ల,నవంబర్6,ప్రభాతవార్త: కుటుంబ నియంత్రణ చేయించుకున్న రోగులు త్వరగా కోలుకోవడానికి కొన్ని సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలని డిసిహెఎస్ డాక్టర్ చింతా రమేష్ అన్నారు. స్థానిక పిహెచ్‌సిలో సాధారణ కాన్పులు అయిన నలుగురు మహిళలకు గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శస్త్ర చికిత్సలు జరిగిన తర్వాత డాక్టర్ సూచనల ప్రకారం విశ్రాంతి తీసుకోవాలని, కొన్ని వారాల పాటు శారీరక శ్రమను తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ హన్మంతరావు, శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కుర్సం సమ్మక్క ఆశయాలను కొనసాగిద్దాం

### -సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి

బయ్యారం,నవంబర్6,ప్రభాతవార్త: బయ్యారం మండలం రామచంద్రాపురం గ్రామంలో కుర్సం అశోక్ మాతృమూర్తి కుర్సం సమ్మక్క అనార్యోగంతో అక్టోబర్ 27న మరణించింది. ఈ మేరకు గురువారం రామగుండాల గ్రామంలో ఏర్పాటు చేసిన సమ్మక్క సంతాప సభలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు కే.అనంతరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమ్మక్క చిన్నకుమారుడు అశోక్ విప్లవోద్యమంలో రహస్య దళంలో పనిచేస్తున్న సమయంలో సమ్మక్కను పోలీసులు అనేక నిర్బంధాలకు, చిత్రహింసలకు గురిచేశారన్నారు. తన చివరి శ్వాస వరకు పార్టీకి, ప్రతిఘటన రహస్య దళాలకు తన సహాయ సహకారాలు అందించిన్నారు. కుర్సం సమ్మక్క ఏ ఆశయం కోసం పనిచేసిందో ఆ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అశోక్, ఊక్లా, పొలారి శ్రీనివాస్, ఊకే పద్మ, రవి, మధార్, వెంకటరెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, రామచంద్రు, కవిత, భాస్కర్‌రెడ్డి, కోరం వెంకటేశ్వర్లు, కోటమ్మ, నారాయణ, బుజ్జమ్మ, నాగయ్య, బాలయ్య, జ్యోతి, వసంత, అరుణ, జనార్దన్, వెంకన్న, గణేష్, అనిల్, హనుమ తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతుకు పరిహారం అందించాలి

*నరసింహుల పేట నవంబర్6, ప్రభాతవా*

అకాల వర్షంతో పంట నష్టపోయిన ప్రతి రైతు పంటను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి నష్టపరిహారం అందించాలని అఖిలభారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు చిర



యాకన్న అన్నారు గురువారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ఆసరాగా ఉండే ఫసల్ బీమా పథకాన్ని వెంటనే గుర్తింపజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు చిమ్ముల కమలాకర్ శీను రామచంద్రు వెంకన్న దుర్గమ్మ విజయ రామ తార సోమక్క తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక నూతన పరిజ్ఞానంతో తరగతులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్య కుమార్ సింగ్

*నరసింహుల పేట నవంబర్ 6 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అత్యాధునిక నూతన పరిజ్ఞానంతో తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్య కుమార్



సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ మండల పరిషత్ ఉన్నత పాఠశాల అంగన్వాడి కేంద్రం తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అనంతరం పాఠశాలలోని డైనింగ్ హాల్ టాయిలెట్స్ స్టడీ రూమ్ కిచెన్ షెడ్ స్టోర్ గది స్టడీ అవర్లో జరుగుతున్న తరగతులను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్య అందించాలని ప్రతి విద్యార్థిని విద్యార్థుల విద్యా సామర్థ్యాలను గమనిస్తూ సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు తాసిల్దార్ రమేష్ బాబు ఎంపిఓ యాకయ్య ఆర్ఐ అఖిల్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా పురస్కారాలు

### జిల్లా సంక్షేమాధికారి

*నవంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో జరగబోయే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 3.12. 2025 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు అందుకోవడానికి అర్హులైన దివ్యాంగులు, మరియు సంస్థలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా సంక్షేమ అధికారి ఆహ్వానిస్తున్నారు. అర్హులైన వారు 12. 11. 2025 సాయంత్రం 5 గంటల లోపు మహిళా శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం రూమ్ నెంబర్ జి 1 నందు దరఖాస్తులు చేసుకోగలరని ఒక ప్రకటనలో జిల్లా సంక్షేమ అధికారి తెలియజేశారు. వాటిని జిల్లా సంక్షేమ అధికారి పరిశీలించి డైరెక్టర్ హైదరాబాద్ గారికి పంపడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లాలోని అర్హులైన వ్యక్తులు, మరియు సంస్థలు దరఖాస్తులను కింద తెలిపిన ఆన్లైన్ వెబ్సైట్లో తెలిపిన వివరాల ప్రకారం మీ యొక్క అర్హతలకు అనుగుణంగా సంబంధించిన క్యాటగిరిలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి హనుమకొండ ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ 12. 11. 2025 సాయంత్రం 5 గంటలు అని తెలియజేశారు. ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు దివ్యాంగుల, వయవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం రూమ్ నెంబర్ జి 1 నందు కార్యాలయం పనివేళల్లో సంప్రదించగలరని జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ధర్మసాగర్ మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోటీలు

*ధర్మసాగర్ నవంబర్ 6 (ప్రభాతవార్త):*

టిసాట్ తెలంగాణ రాష్ట్ర హెడ్మాస్టర్స్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో వ్యాసరచన ఎలోక్యూషన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి డా రామ్ ధన్ ప్రారంభించి విద్యార్థులకు క్రమశిక్షణే జీవితంలో విజయానికి మూలం అని ప్రేరణాత్మక సందేశం అందించారు.ఈ కార్యక్రమాన్ని జెడ్పీహెచ్ఎస్ ఉనికిచర్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ధర్మసాగర్ కెబి ధర్మ ప్రకాష్ సమన్వయపరచారు.పోటీలకు అధ్యాపకులు కవితా దేవి సురేష్ పద్మజ రాజమ్మ కిరణ్మయి రామకృష్ణ జడ్జీలుగా వ్యవహరించి విద్యార్థులను ఉత్తేజపరిచారు.ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో వ్యక్తీకరణ నైపుణ్యం జ్ఞానం పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించబడింది.వ్యాసరచన విభాగంలో ఎం మనోజ్ జిల్లా పరిషత్ బాలు ఉన్నత పాఠశాల ధర్మసాగర్ వక్తృత విభాగంలో సాయి చరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉనికిచెర్ల క్విజ్ పోటీలో జిల్లా పరిషత్ బాలు ఉన్నత పాఠశాల విద్యార్థులు బహుమతులు పొందారు వీరికి సమన్వయకర్త శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు.



## క్రీడలతో మానసిక ఆరోగ్యం సాధ్యం

*తొర్రూరు నవంబర్ 06 ప్రభాతవా*

క్రీడలతో మానసిక శారీరక, ఆరోగ్యం సాధ్యమని తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వెలికట్ట శివారు అభ్యాస్ పాఠశాల ఆవరణలో ఇంటర్ స్కూల్ గేమ్స్ పేరిట విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు ట్రస్మా ప్రతినిధులు బహుమతులు అందించారు. ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, కోశాధికారి కేతిరెడ్డి నరేష్ రెడ్డిలతో కలిసి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సురేష్ మాట్లాడారు. క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, నిత్యజీవితంలో క్రీడలను భాగంగా చేసుకోవాలని కోరారు. క్రీడల్లో పాల్గొనే వారి ఆలోచనా సామర్థ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. యువకులు, విద్యార్థులు సామాజిక మాధ్యమాల కు బానిస కావద్దని, ప్రతిరోజు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పలు క్రీడల్లో రాణిస్తే విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీని రూపొందించి క్రీడలకు ప్రాధాన్యమస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాళ్లపల్లి రమేష్, జిల్లా ప్రధాన సలహాదారు ముత్తినేని జయప్రకాష్, ట్రస్మా ప్రతినిధులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## ర్యాగింగ్ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 6 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో పీజీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ర్యాగింగ్ బారిన పడకుండా యూనివర్సిటీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కె.యు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం కు ప్రతినిధి బృందం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షురాలు పి.అనూష మాట్లాడుతూ కేయూలోని బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్స్ లో, వివిధ డిపార్ట్మెంట్లలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులను రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇంటరాక్షన్



(ఐపి)పేరిట వేధింపులకు గురి చేసే అవకాశం ఉన్నదని ఆమె తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్లలో సంబంధిత అధ్యాపకుల సమక్షంలోనే పరిచయ కార్యక్రమాలు నిర్వహించుకోవాలి తప్పితే అధ్యాపకుల ప్రమేయం లేకుండా ఇంటరాక్షన్ పేరిట జూనియర్ విద్యార్థులను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ హాస్టల్స్ లో సంబంధిత జేడీలు, సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించి, నూతన విద్యార్థులకు అండగా, వారి చదువులకు పూర్తిస్థాయి భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ర్యాగింగ్ వలన జరిగే దుష్పరిణామాల పట్ల వివిధ డిపార్ట్మెంట్ల లోని విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో ర్యాగింగ్ ను ఉపేక్షించేది లేదని, ర్యాగింగ్ కు ఎవరుపాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నాయకులు గణేష్, శ్రీజ, రాము, సాధన, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పరిపాలన భవనం ముందు ధర్నా

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 6 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం కేయూ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. పరిపాలనా భవనం ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు కేయూ వైస్ ఛాన్సలర్ బయటికి వచ్చి మా సమస్యలు విని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం కేయు రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రన్ విద్యార్థుల వద్దకు వచ్చి మీ సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవం పత్రిక ఆవిష్కరించిన కడియం శ్రీహరి

***ధర్మసాగర్ నవంబర్ 6 (ప్రభాతవార్త):***

హనుమకొండజిల్లా ధర్మసాగర్ మండలం (కేశవనగర్ సమీపంలో) క్యాతంపల్లిగ్రామంలో తెలుగురాష్ట్రాల్లో ఏకైకనవనాగ క్షేత్రం గా ప్రసిద్ధిగాంచిన శ్రీ నవనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో 26 నవంబర్ 2025 బుధవారం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ 8గంటలకు అష్టోత్తర ఘటాభిషేకం 9 గంటలకు



లక్ష పుష్పార్చన 10 గంటలకు గ్రహదోషాలకి సర్ప దోషాలకి ప్రత్యేక పరిహారంగా ఆశ్లేష బలి కార్యక్రమం అన్నప్రసాద వితరణ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని ఆలయ చైర్మన్ గంటా పవన్ శర్మ ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ శర్మ దేవాలయం కు వచ్చే భక్తులు రోడ్డు సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్నారని కేశనగర్ నుండి పెద్ద పెండ్యాల వరకు మూడున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మిస్తే దేవాలయానికి వచ్చే భక్తులకే కాకుండా చుట్టుపక్కల గ్రామ వ్యవసాయదారులకు కూడా అనుకూలంగా ఉంటుందని రోడ్డు నిర్మాణానికి సహకరించవలసిందిగా శ్రీహరినీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు జ్ఞానేశ్వర్ క్యాతంపల్లి మాజీ సర్పంచ్ విప్లవ రెడ్డి తెలంగాణ అమరేందర్ రెడ్డి కేశవనగర్ మాజీ సర్పంచ్ రవికుమార్ నర్సింగ్రావుపల్లి మాజీఉపసర్పంచ్ రాజు సుబ్బారెడ్డి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మౌన దీక్ష కి ఎల్. హెచ్. పి. ఎస్ నంగారా భేరి మద్దతు

***నవంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :***

గురువారం బీసీ స్టేట్ జాక్ పిలుపు మేరకు ఉమ్మడి వరంగల్ బీసీ జాక్ చైర్మెన్ వడ్ల కొండ వేణు గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో తల పెట్టిన మౌన దీక్ష కి లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) నంగారా భేరి




పూర్తి మద్దతు తెలుపుతుంది అని లంబాడి హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు సునీల్ నాయక్ అన్నారు. సునీల్ నాయక్ మాట్లాడుతూ రాబోయే ప్రతి పోరాటం లో బీసీ జాక్ కి పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ 42 పర్సంటేజ్ రిజర్వేషన్ బీసీ లకు వచ్చే వరకు వాళ్ళు ఏ పిలుపు నిచ్చిన వారి వెనక ఉంటామని అన్నారు. టి పి ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బి పి ఎన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిసి లు అందరూ ఏకమైనప్పుడే తమ 42 పర్సంటేజ్ రిజర్వేషన్ సాధిస్తారని అలాగే ఈ. డబ్ల్యూ. ఎస్ 10 పర్సంటేజ్ రిజర్వేషన్ ఎలా సాధ్యం అయిందో అలాగే రాజ్యాంగాన్నీ సవరణ చేసి బిసి లకు 42 పర్సంటేజ్ రిజర్వేషన్ ఇవ్వాలి, దీని మీద కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులతో పాటు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు లోక్ నాయక్, గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఏ హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నికలు అధ్యక్షుడిగా భూక్యా సిద్దు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

***నవంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :***

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీడబ్ల్యూజేఏ) హనుమకొండ




జిల్లా నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా భూక్యా సిద్దు నాయక్ (టుడే ఫ్రీడమ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ దేవేందర్ నాయక్ (సాక్షి ), కోశాధికారిగా భూక్యా శ్రావణ్ కుమార్ (పబ్లిక్ న్యూస్), ఉపాధ్యక్షుడిగా నూనావత్ శ్రీనివాస్ నాయక్ (పబ్లిక్ న్యూస్), సహాయ కార్యదర్శిగా బాదావత్ ప్రదీప్ నాయక్ను ఎన్నుకున్నారు. అలాగే ఆంగోత్ సుధాకర్, బానోత్ అనిల్ నాయక్, లకావత్ సుమన్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ, "టీడబ్ల్యూజేఏ సంఘం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని కోరుకుంటున్నాం" అన్నారు. ఏజెన్సీ, మైదాన ప్రాంతాల గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, వారికి ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు కల్పించేందుకు ప్రభుత్వాన్ని కోరతామని తెలిపారు. గిరిజన జర్నలిస్టులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ అందించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కోకన్వీనర్ గుగులోత్ కల్యాణి, రాష్ట్ర నాయకుడు విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

### బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్

***పరకాల నవంబర్ 6 (ప్రభాత వార్త )***

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ కాంగ్రెస్ తెలిపారు. గురువారం ఆయన మైనార్టీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రియాజ్ నేతృత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం 283 బూత్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆదరణ పొందుతున్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి విశేష మద్దతు ఇస్తున్నారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు తమకు పట్టం కడతారని, గత 10 ఏళ్ల పాలనలో అభివృద్ధి చేయకుండా సొంత ఇళ్లు నింపుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిందని, ఇదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. నవీన్ యాదవ్ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందుబాటులో ఉంటాడని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు జనాకర్షణగా ఉన్నాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి తో పాటు ప్రజల కోసం పనిచేసే నాయకులను ఆదరించాలని, భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నషిర్, యాసీన్, సలాం, మహబూబ్, సికిందర్ ఖాన్, ఆషరత్ అహ్మద్, సయ్యద్ సమీర్, అసరద్, ముక్తార్, ఇర్ఫాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## ట్రస్మా ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

***కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త***

ఈనెల 14న బాలల దినోత్సవం నేపథ్యంలో ట్రస్మా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించారు. కేసముద్రంలోని సెయింట్



జాన్స్ హై స్కూల్ లో గురువారం నిర్వహించిన ఈ క్రీడల్లో ఏడు పాఠశాలల నుండి హాజరైన విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి కాలేరు యాదగిరి ప్రారంభించినట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చిర్ర యకాంతం గౌడ్ తెలిపారు. మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జోన్ అధ్యక్షులు జోగుడాంగయ్య, ట్రస్మా బాధ్యులు గంజి వీరేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, శ్రవణ్ రెడ్డి, పిఈటీ లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

***కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవా***

మ్తండలంలోని కల్వల మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పార్ట్ టైం



జాబ్ మోసము, నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫాం మోసములు ఇతర ఆన్లైన్ లో జరుగు మోసాలు, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ పి. సత్యనారాయణ, ఎస్సైలు క్రాంతి కిరణ్, నరేష్, కరుణాకర్, బ్లూ కోట్ సిబ్బంది రజిత, రాజేందర్, రాంజీ, ఉపాధ్యాయులు రమేష్, సోమయ్య, నర్సయ్య, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## సీసీఐ నిబంధనలు సడలించాలి

### మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

***పరకాల నవంబర్ 6 (ప్రభాత వార్త)***

భారత పత్తి సంస్థ (సీసీఐ) ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటాం అనే నిబంధన ఎత్తివేసి గతంలో మాదిరిగా ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందపట్ల రాజిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలుగకుండా సీసీఐ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సంవత్సరం పత్తి కొనుగోలు కేంద్రాలలో సీసీఐ అధికారులు తేమ, నాణ్యత ఏడు క్వింటాళ్ల పరిమితి అని కొత్త, కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం సరిగ్గా అనుకూలిస్తే ఎకరాకు 12 నుండి 15 క్వింటాళ్ల పత్తి పండుతుందని తెలిపారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. తేమ శాతం 20 శాతం వరకు ఉన్నాపత్తి పంట



సీసీఐ కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఖికపాస్ కిసాన్ఖి యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో కొనుగోళ్లు చేయాలన్నారు.

# ఓరుగల్లులో ఆర్.ఎస్. బ్రదర్స్ సరికొత్త షోరూం శుభారంభం

## ముఖ్య అతిధిగా పాల్గొని అలరించిన సినీనటి శ్రీ లీల
## హాజరైన రాజకీయ వ్యాపార వాణిజ్య ప్రముఖులు
## అభిమానులు ప్రజలతో కిక్కిరిసి పోయినా వరంగల్ స్టేషన్ రోడ్
## నగరంలో సందడిగా మారిన ఆర్ ఎస్ బ్రదర్ షో రూమ్ ప్రారంభం

*వరంగల్ సిటి నవంబర్6 ప్రభాతవార్త*

భారతదేశంలోనే రిటైల్ వ్యాపారంలో బ్రాండ్ ఇమేజ్ ని సృష్టించిన ఆర్.ఎస్.బ్రదర్స్ దక్షి ణ భారతదేశంలో విస్తరణలో భాగంగా గురువారం తఓరుగల్లు మహా నగరంలో తమ సరికొత్త షోరూం అంగరంగ వైభోగంగా శుభారంభం చేసింది. వ్యాపార రంగంలో ప్రముఖ దార్శనిక్కులెన పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమోళి, టి.ప్రసాదరావు, దివంగత పి.సత్యనారాయణ లు సుదూర దృష్టితో ప్రణాళికాబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్.బ్రదర్స్ సంస్థ సంప్రదాయాన్ని, ఆధునిక ఫ్యాషన్లను మేళవించి భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువవుతోంది. అందులో భాగంగా ప్రముఖ సినీతార శ్రీలీల ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిని వెలిగించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె సరికొత్త షోరూం ను సందర్శించి నగరంలోని షాపింగ్ ప్రియులకు ఇది అందమైన కొనుగోలు గమ్యంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.బ్రదర్స్ రిటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వినియోగదారుల అభిరుచుల వైవిధ్యానికి తగినట్లుగా తమ బ్రాండ్ మరింతగా విస్తరిస్తుందని అన్నారు. మారుతున్న పోకడలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యతతో, సరసమైన ధరలతో కొత్తదనాన్ని అందించ గలమని,ఇతర ప్రాంతాలలో కొత్త షోరూమ్స్ నెలకొల్పనున్నామని తెలిపారు. వరంగల్‌లో షోరూమ్‌లో విక్రయానికి అందుబాటులో ఉంచిన వస్త్ర వైవిధ్యంలో కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులను ప్రతిబిం బించేఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ రూ.149ల ప్రారంభ ధరతో కొనుగోలు దారులను ఆకట్టుకున్నాయి. కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహెంగాలు మొదలుకుని పర్వదినాల్లో ధరించే కుర్తాలు, ఆకర్షణీయమైన వెస్టన్‌వేర్ వంటివి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి. సంస్థ ఛైర్‌పర్సన్, హోల్ టైం డైరెక్టర్ శ్రీ పొట్టి వెంకటేశ్వర్లు, తమ వరంగల్ షోరూమ్‌లో వెడ్డింగ్ కలెక్షన్స్, పెళ్లి కుమార్తె సంప్రదాయ వస్త్రాలంకరణకు సంబంధించిన సాధికారికమైన పనితనంలోని ప్రత్యేకత గురించి వివరించారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సీర్ణ రాజమోళి భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారుల అభిరుచుల్ని, తాజా ఫ్యాషన్లను ప్రతిబింబించే వస్త్రశ్రేణి తమ వద్ద లభిస్తోందని చెప్పారు. సంస్థ హోల్ టైం డైరెక్టర్ శ్రీ తిరువీధుల ప్రసాదరావు వరంగల్ వాసులకు హృదయ పూర్వక స్వాగతం పలుకుతూ వరంగల్‌లోని కొనుగోలుదారులు మెచ్చుకునే వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఆకర్షణీయమైన ఫ్యాషన్లతో అందుబాటు ధరలలో ఒకే చోట లభిస్తోందని, పండగలు, వివాహాది శుభకార్యాలకు అవసరమైన షాపింగ్ కోసం తమ షోరూమ్‌కి విచ్చేయాల్సిందిగా కోరారు.






# పేదల సొంతింటి కలను నెరవేస్తున్న ప్రభుత్వం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల నవంబర్ 6 (ప్రభాత వార్త)*

పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్ల పథకం నెరవేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ప్రతి కుటుంబంలో సంతోషాలు నింపుతున్నాయని పేర్కొన్నారు.పరకాల మండలం నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను గురువారం ప్రారంభించారు. ఆయన చేతుల మీదుగా గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో ఇళ్లు లేని, కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న పేద కుటుంబాలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే తమ లక్ష్యమని వివరించారు.బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్రూంల పేరుతో కాలయాపన చేస్తూ కాలం వెళ్లదీసి కల్వకుంట్ల కుటుంబం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోట్లు కూడబెట్టుకున్నారని తెలిపారు. పరకాల నియోజకవర్గంలోని ఏ ఒక్క డబుల్ బెడ్రూం నిర్మించిన దాఖలాలు లేవని ఆన్నారు. పేదలకు సంక్షేమ పథకాల పేరుతో అనేక అక్రమాలు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పటిష్ట కార్యచరణతో వరద ముంపు నివారణ చర్యలు

## బల్దియా కమిషనర్ తో కలిసి ముంపు ప్రాంతాల్లో సందర్శవరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

*వరంగల్ సిటీ నవంబర్ 6 ప్రభాతవా*

ప్తటిష్ట కార్యచరణతో వరద ముంపు నివారణ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తెలిపారు. గురువారం వరంగల్ నగరంలోని ప్రాంతంలోని వరద ముంపుకు ప్రభావితమైన చిన్న వడ్డేపల్లి చెరువు పరిసర ప్రాంతాలు, లక్షి ్మ గణపతి కాలనీ, ఎల్బీనగర్ లోని అంబెడ్కర్ నగర్,



ప్రాంతాలలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ముంపు సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్, రెవిన్యూ, మునిసిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక డ్రెయినేజీ వ్యవస్థలను సమీక్షి ంచి, నీటి ప్రవాహ మార్గాలను సరిచేసే చర్యలు తక్షణం చేపట్టాలని సూచించారు. కలెక్టర్ ప్రజల సమస్యలను నేరుగా విని, త్వరితగతిన ఉపశమన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్ సురేష్ జోషి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఇరిగేషన్ ఈ ఈ కిరణ్ బల్దియా ఈ ఈ సంతోష్ బాబుడి ఈ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్

*వరంగల్ సిటీ నవంబర్6 ప్రబ్జాతావా*

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల



సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని జిల్లా ఈవీఎం గోదాములను తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వందేమాతరం సామూహిక గీతాలాపన

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, నవంబరు 6 ప్రభాతవార్త :*

మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆగీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందన్నారు. కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో"వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందేమాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రమాణ స్వీకార మహోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రం నిజామాబాద్ రోడ్ లోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో గత ఏడు మాసాల క్రితం ప్రాణ ప్రతిష్ట జరిగిన శ్రీ లక్ష్మీ ్ర గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజతో పాటు సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, కార్తీక దీపాలంకరణ, నిర్వహించారు తదనంతరం ఆలయ కార్యవర్గం, ప్రమాణ స్వీకార మహోత్స వం ఘనంగా జరిగిందని అనే కార్యవర్గ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులందరికీ నిర్వాహకులు అల్పాహారం అందించారు ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎంసాని మహేష్, సుజాత, కోటగిరి శ్రవణ్ కుమార్, కళ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, శ్రీదేవి , భక్తులు మాతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ఆస్తికోసమే కోడలి పథకం..

### సినిమా స్టైల్లో చోరీకి విఫల యత్నం... అడ్డొస్తే అత్తామామలను హతం చేయాలంటూ వ్యూహం... వివరాలు వెల్లడించిన డీఎస్పీ సతీష్

.పాల్వంచ క్రైమ్, నవంబర్ 6 ప్రభాతవార్త:

తన మామ డ్యూటీ చేసిన సమయంలో సంపాదించిన సొమ్ము... పదవి విరమణ పొందిన తరువాత వచ్చిన డబ్బులు.. నగలు.. ఇతర ఆస్తి పత్రాలు గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ... ఎలాగైనా ఆ సొత్తు కాజేయాలని కోడలు పథకం రచించింది అచ్చం సినిమా స్టైల్ లో తన అత్తమామలను బెదిరించి అవసరమైతే హత్య చేసైనా సరే ఆ డబ్బును కాజేయాలని కుట్ర పన్నింది. ఈ కుట్రలో తన కన్న తండ్రి తో పాటు తనకు పుట్టిన కుమారుడిని సైతం వాడుకుంది. తమకు సముచిత స్థానం ఇవ్వడం లేదని భావించి ఈ దారుణానికొడిగట్టింది అయితే అసలు వారు సొత్తు కాజేయకముందే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు... అనుకున్నదొకటి... అయినది ఇంకొకటి... అన్నచందంగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా... అసలు వాస్తవాలు బయటపడ్డాయి.. ఇందుకు సంబంధించిన వివరాలను పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం అర్ధరాత్రి 2 గుంటల సమయంలో పాల్వంచ పట్టణ పరిధిలో దమ్మపేట సుంటర్ దగ్గరలో ఉన్న మారుతి సుజుకి షో రూమ్ దగ్గర ఉన్న అమ్మల గార్డెన్ సమీపంలో 2 కార్లలో కొందరు అనుమానిత వ్యక్తులు ఉండగా నైట్ పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న పాల్వంచ పోలీసులు అనుమానంగా ఉన్న వారిని సోదా చేసారు. వారి వద్ద ఒక కత్తి, రెండు ఐరన్ రాడ్ లు, మంకీ కాప్ తారస పడ్డాయి. దింతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా... పాల్వంచ దమ్మపేట సెంటర్కు చెందిన అబ్దుల్ రసూల్ తన తల్లి అయిన ఫరా సుల్తాన దగ్గర ఉన్న డబ్బులు దొంగతనం చేయడానికి వచ్చారని, ఎవరైనా అడ్డువస్తే వారిని చంపి అయిన డబ్బులు తీసుకుని రావాలని కత్తి, ఐరన్ రాడ్ లు, 4 మంకీ కాప్స్ తీసుకుని వచ్చామని అన్నారు. దీనికి అబ్దుల్ రసూల్ భార్య ఇస్రత్ , ఆమె కొడుకు అబ్దుల్ వాజిద్, ఇస్రత్ తండ్రి మొహమ్మద్ ఒస్మాన్ లు కలిసి పథకం ప్రకారం మొహమ్మద్ ఒస్మాన్ తనతో పాటు, తనకు తెలిసిన బచ్చన్నగుడం, హైదరాబాద్ లకు చెందిన 8 మంది వ్యక్తులను మాట్లాడుకుని ఒక పథకం ప్రకారం పాల్వంచ వచ్చారు. అబ్దుల్ రసూల్ ఇంటి వద్ద రెక్కి నిర్వహిస్తుండగా పెట్రోల్లింగ్ లో ఉన్న పాల్వం టౌన్ ఎస్సై కే.సుమన్ వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. వారిని గురువారం జుడిషియల్ రిమాండి నిమిత్తం కోర్ట్ లో హాజరుపర్చారు. నిందితుల వద్ద నుండి ఒక కత్తి, రెండు ఐరన్ రాడ్లు, నాలుగు మంకీ టోపీలు, 8 సెల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐ సతీష్, ఎస్హెచ్ఓ సుమన్, ఎస్సై కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు. బ్లూ కోర్టు సిబ్బంది హుస్సేన్, అబ్బురం, స్టాప్ అండ్ టీం కు డి.ఎస్.పి ప్రత్యేక అభినందనలు తెలిపారు.




## కన్నుల పండుగగా భవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణం

### -శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

గార్ల, నవంబర్6, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని బ్రహ్మసూత్రం శివలింగం ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణ మండపంలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కార్తీకమాస ఉత్స వాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున 4గంటల నుండి ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్‌శర్మ ఆలయంలోని కోనేటి గంగాజలంతో స్వామివారిని అభిషేకించారు. అభిషేకాలు, గోత్రనామార్చనలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలలు సమర్పించి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణమండపంలోకి వేదమంత్రాలు, సన్నాయి మేళతాలాలతో భవాని సమేత రామలింగేశ్వరస్వామిన వేంచేయించారు. కళ్యాణతంతులో భక్తులు మండా రాజేందర్-సంధ్య, ఊరుకొండ శ్రీనివాసరావు-విజయశ్రీ, మహేష్-అనూష దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి పీటలమీద కూర్చొగా వేద పండితులు రామాయణం రామాచార్యులు, నంగునూరి ప్రవీణ్‌కుమార్ వేదమంత్రాల నడుమ కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జిల్లా ధర్మప్రచార మండల సభ్యులు మాలోతు రాములు నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర బన్సి లాల్ దంపతులు, లక్ష్మణ్‌నాయక్ దంపతులు, జయశంకర్ దంపతులు, హతిరాంనాయక్, రాంభద్రయ్య, శ్రీనివాస్, కృష్ణ, అరుణ, వర్షిత, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సింగరేణిలో సిమెంట్ చోరీ...

### ప్రయివేట్ నిర్మాణాలకు సంస్థ సిమెంట్.. చోద్యం చూస్తున్న సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్లు...

కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థకు చెందిన సిమెంట్ ను సంస్థలో జరిగే నిర్మాణ పనులకు మాత్రమే వినియోగించాలి. ఐతే దీనికి విరుద్ధంగా .. సిమెంట్ను ఓ కాంట్రాక్టర్ తన ఇంటి నిర్మాణం కోసం వినియోగిస్తున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని నందా తండా పంచాయతీ బంజారాహిల్స్ కాలనీ వద్ద సింగరేణి కొత్తగూడెం కాంట్రాక్టర్ సిమెంట్ ను తన ఇంటి నిర్మాణం కోసం వినియోగిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు సింగరేణి ఎస్ అండ్ పిసి ఇంటెలిజెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. చుంచుపల్లి మండలం నంద తండా గ్రామపంచాయతీ పరిధిలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1లో ఇల్లు నిర్మించుకుంటున్న ఓ వ్యక్తి సింగరేణి సంస్థ సిమెంటును దొంగలిచ్చినట్లు సమాచారంతో వెంటనే అక్కడికి చేరుకొని సింగరేణి అధికారులు ఐదు బస్తాల సిమెంటును రికవరీ చేశారు. ఈ విషయం పైన సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. చర్యలు తీసుకుంటారో లేదా జాప్యం చేస్తారా వేచి చూడాలి....


## ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించిన డిఎస్ఓ

తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త

జిల్లా సివిల్ సప్లై అధికారి డి.చందన్‌కుమార్ పలు సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాలను గురువారం పరిశీలించారు. సివిల్ సప్లై డిటి కిరణ్‌తో కలిసి కొత్తగా ఏజెన్సీ ద్వారా ఇచ్చిన మీటర్లను సంబంధిత మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో ట్యాగ్ చేయడం లాంటి వాటిని పరిశీలించారు.

## చిన్నగూడూరులో కార్తీక పౌర్ణమి వేడుకలు

చిన్నగూడూరు, నవంబర్5, ప్రభాతవార్త:



కార్తీకమాసంలో పవిత్రమైన కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని తెల్లవారుజామునుండే భక్తులు ఆకేరువాగులో స్నానం చేసి దీపాలు వెలిగించారు. దీంతో ఉదయం ఆశీర్వాద పరిసర ప్రాంతాలు కార్తీకమాసాన్ని పురస్కరించుకొని చిన్నగూడూరు మండలకేంద్రంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా కార్తీకపౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండిశివలింగానికి ప్రత్యేక ప్రత్యేక పూజలు, అభిషేకాలు శివనామస్మరణతో కార్తీక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. సాయంకాలం సమయంలోశివాలయంలో దీపాలను వెలిగించారు. ప్రత్యేక శివలింగాన్ని పోలిఉన్న దీపాలను ప్రత్యేక ఆకర్షణగా ఉంది.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

గార్ల, నవంబర్6, ప్రభాతవార్త:



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలని జెవివి మండల అధ్యక్షుడు మాచర్ల సుందర్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందర్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 7న పాఠశాల స్థాయి, 21న మండలస్థాయి, 28న జిల్లాస్థాయి, డిసెంబర్ 12,14న రాష్ట్రస్థాయిలో ఈ పోటిలు జరుగుతాయన్నారు. జెవివి గౌరవ అధ్యక్షులు మాలోతు శివ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలస్థాయి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థులలో పరిశీలన, వివేచన, విచక్షణ, హేతుబద్ధ ఆలోచన, పరిశోధన శక్తి పెంపొదించుటకు ఉపాధ్యాయులు కృత్యాధార, ప్రయోగాత్మక బోధనకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పద్మ, ఎం.డి ఫయాజ్, సురేందర్‌రెడ్డి, స్వామి, వీరన్న, కన్నయ్య, కవిత, వీరస్వామి, శ్రీను, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కుట్రకు స్వదేశీ వ్యవసాయం బలి

తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త

రైతులను వ్యవసాయం నుండి దూరం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శనరావు ఆరోపించారు. తల్లాడ వాసవి కళ్యాణ మండపంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సత్తుపల్లి డివిజన్ మహాసభలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులకు వ్యవసాయాన్ని దూరం చేసి, కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని ధ్వజమెత్తారు. అమెరికా నుండి పత్తి, గోధుమలు, మాంసం విక్రయాలకు అనుమతి ఇస్తూ నరేంద్ర మోడి ప్రభుత్వం స్వదేశీ వ్యవసాయానికి మంగళం పాడేందుకు సిద్ధమౌతోందని ఆరోపించారు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్దంగా ప్రత్తి రైతులను మోసం చేస్తున్నాయని, ఎకరానికి 8 క్వింటాళ్ళ పత్తిని విక్రయాలు జరిపిందేందుకు తేమ శాతం పేరుతో ముప్పుతిప్పలు పెడుతున్నారని, నిబంధనలు ఎత్తివేసి రైతులపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా రూ.8110లకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు సాయినేని ప్రకాశరావు జెండా ఆవిష్కరించగా జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, బొంతు రాంబాబు, ఐనాల రామలింగేశ్వరరావు, పులి వెంకట నర్స య్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ, దేవాలయ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు

## నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి

**చిట్యాల రూరల్, నవంబర్ ౦6, ప్రభాతవార్త :** ప్రభుత్వ, దేవాదాయ ధర్మాదాయశాఖకు చెందిన భూములను ఎవరైనా వ్యక్తిగతంగా లేదా రియల్ ఎస్టేట్ సంస్థల పేరుతో వాడుకుంటే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి హెచ్చరించారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీతిరుమలనాథ స్వామి ఆలయానికి చెందిన భూముల నుండి ఒక రియల్ ఎస్టేట్ సంస్థ వెంచర్‌కు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేస్తోందని ఇటీవల గ్రామస్థులు చేకూరి గణేష్, పొట్లపల్లి చిన్నస్వామి తో పాటు తదితరులు జిల్లా కలెక్టర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు గురువారం నల్గొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి ఆభూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 201లో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయానికి 77.32 గుంటల భూమి ఉందని, అదే సర్వే నంబరులో 23.09 గుంటల ప్రభుత్వ భూమి, గతంలో మూడెకరాలు ఆసైన్డ్ చేశారని తెలిపారు. త్వరలోనే ఆలయ



భూములకు ఆనుకుని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి, గ్రామస్తుల సమక్షంలో సర్వే చేయించి హద్దులు నిర్ణయిస్తామన్నారు. దేవాలయ భూములు ఆక్రమణకు గురికాకుండా దేవాదాయ శాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఇంచార్జ్ తహసీల్దార్ బి. విజయ, దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఈవో అంబటి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయమైన రహదారులకు మరమ్మతులు చేపట్టాలి : డీవైఎఫ్ఐ

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :**



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాటు పరిశ్రమలకు సంబంధించిన భారీ వాహనాల రాకపోకల వల్ల పూర్తిగా దెబ్బతిన్న బీటీ రహదారులకు అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డీవైఎఫ్ఐ చిట్యాల మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు పేరేపల్లి, వెలిమినేడు పిట్టంపల్లి మధ్యన కంకర తేలి, గుంతల మయమైన బీటీ రహదారులను గురువారం ఆయన డీవైఎఫ్ఐ మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిమినేడుతో పాటు సమీప గ్రామాల పరిధిలో ఉన్న వివిధ పరిశ్రమలకు సంబంధించిన భారీవాహనాలు తరచూ ఈ రహదారులపై ప్రయాణించడం వల్ల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిపోయిందన్నారు. ఈరహదారిపై ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు ప్రయాణించాలంటే జంకుతున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలు జరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలను కొనసాగిస్తున్నా ప్రజలకు కలిగే ఇబ్బందులపై కనీసం స్పందించడం లేదని వాపోయారు. రోడ్డు సామర్థ్యానికి మించి వందలాది భారీలారీలు, ట్యాంకర్లు నిత్యం ప్రయాణించడం వల్ల రోడ్లపై గుంతలు ఏర్పడి, బురదమయంగా మారాయని తెలిపారు. ఎన్నిసార్లు విన్నవించినా పరిశ్రమల యాజమాన్యాలు స్పందించడం లేదని ఆరోపించారు. తక్షణమే అధికారులు స్పందించి రహదారులను మరమ్మతు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు కూరాకుల బాలు, గోలి సాయికిరణ్, గోలి సాయి విగ్నేష్, మెరుగుమల్ల సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన వ్యర్థాలు తిన్న గొర్రెల మృతిపై అధికారుల విచారణ

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :**





చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామ శివారులో గత నెలలో రసాయన వ్యర్థాలను తిని పదుల సంఖ్యలో గొర్రెలు మృతి చెందిన ఘటనపై జిల్లా అధికారులు స్పందించారు. పిట్టంపల్లి గ్రామానికి చెందిన రైతు, గొర్రెలకాపరి మెట్టు లింగయ్య చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో గురువారం నల్లగొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెం గ్రామ శివారులోని ఫ్యూజన్ రసాయన పరిశ్రమ నుండి వ్యర్థాలను పిట్టంపల్లి గ్రామ శివారులో వదిలేయడంతో వాటిని తిన్న గొర్రెలు మృతు చెందగా, మరో ముప్పై గొర్రెలు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయని తెలిపారు. రైతు విన్నపాలను ఆలకించిన ఆర్డీవో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ బాధిత జీవాల పెంపకందారులకు తగిన నష్టపరిహారం అందజేసి న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. రసాయన వ్యర్థాలను వదిలివేసిన పరిశ్రమ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విచారణలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వి రమేష్, హౌజింగ్ పీడీ ఎస్పీ రాజ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎం. వెంకన్న, ఏఈఈ శంకర్‌బాబు, ఇంచార్జ్ తహసీల్దార్ బి. విజయ, చిట్యాల మున్సిపల్ కమిషనర్ డి. శ్రీను, చిట్యాల పశువైద్య అధికారి డాక్టర్ వి. అభినవ్, ఆర్ఐ కె. అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

**వెంకటాపురం ప్రభాత వార్త,**

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలనే ఉద్దేశంతో వెంకటాపురం మండలంలోని మూడు క్లస్టర్ల రైతు వేదికలలో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ సంయుక్తంగా రైతులకు, ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఆయిల్ పామ్ సాగు విధానం, నీటి సదుపాయం, ఫెర్టిలైజర్ యాజమాన్యం, చీడపీడలు నియంత్రణ, ప్రభుత్వం అందిస్తున్న రాయితీ తదితర వివరాల గురించి ఉద్యాన శాఖ అధికారి కోపిరి లావణ్య, వ్యవసాయ అధికారి నవీన్, ఆయిల్ పామ్ ప్రతినిధులు సత్యేంద్ర, సాంబశివ రావు రైతులకు క్లుప్తంగా వివరించారు. మరిన్ని వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. లావణ్య మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జ్ తప్పనిసరిగా 20 ఎకరాలు చేపించాలని అందుకు సంబంధించిన రైతు పొలం పట్టా పుస్తకం, వన్ బి ,ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు పుస్తకం, ఫోటో, డాక్యుమెంట్స్, డిడి అమోంటు ఆయిల్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి అందజేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులు మిగతా వారికి సైతం అవగాహన కల్పించి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేయాలన్నారు. వ్యవసాయ ఏఈఓ లు, ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు సత్యేంద్ర, సాంబశివ రావు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జీలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# బోర్ల గూడెం నుండి మహాముత్తారం వరకు రోడ్ ను పునర్నిర్మించాలి...

## అజంనగర్ వద్ద వంతెన పున:నిర్మించాలి..

## .సిపిఎం మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్



**మహాముత్తారం, నవంబర్ 6, ప్రభాతవార్త :** మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామం నుండి నర్సింగాపూర్, మీనాజీపేట మీదుగా మహాముత్తారం వరకు రోడ్డు అజాంనగర్ వద్ద వంతెన పునర్నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం మహా ముత్తారం మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు శుక్ర వారం రోజున పాదయాత్ర చేపడు తున్నట్టు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ తెలియజేశారు.వారు మాట్లాడుతూ..బోర్ల గూడెం నుండి నర్సింగాపూర్, మీనాజీపేట, అజాంనగర్ వరకు రోడ్డు గుంతలు ఏర్పడి పూర్తిగా దెబ్బతిని ఇటువైపున ప్రయాణించే ప్రజలు నానా అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొందని, ఏదైనా ఎమర్జెన్సీ అంబులెన్స్ జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈరోడ్డే ప్రధాన రహదారి అయిన రోడ్డు పునర్నిర్మించడంలో పాలకుల నిరక్ష్యం స్పష్టంగా కనపడుతుందని వారన్నారు. అదేవిదంగా అజాంనగర్ వద్ద లోలేవల్ కల్వర్ట్ పూర్తిగా దెబ్బతిన్నది అని అన్నారు. పెగడపల్లి, కేశవపురం మధ్య ఉన్న లోలెవెల్ పెద్దవాగు బ్రిడ్జి ఈ రెండు వర్షాకాలం వచ్చిందంటే 16 గ్రామాల ప్రజలు మండలకేంద్రానికి గాని జిల్లాకేంద్రంకు గాని వెళ్లలేని పరిస్థితి నెలకొంటుందని, రాక పోకలు నిలిచిపోతున్నాయని అన్నారు. వెంటనే ఎత్తైన బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని, వీటి సాధన కోసం శుక్రవారం రోజున ఉదయం బోర్ల గూడెం నుండి నర్సింగాపూర్, మీనాజీపేట మీదుగా మహాముత్తారం తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపడుతున్నామని, ఈ పాదయాత్రకు ఈ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ యొక్క పాదయాత్రని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ నేషనల్ సేవ అవార్డు అందుకున్న అంబేద్కర్ సంఘం నాయకుడు కిరణ్

**చిట్యాల, నవంబర్ 6 ప్రభాతవార్త :**




మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ సంఘం మండల నాయకుడు గురుకుంట్ల కిరణ్ అంబేద్కర్ నేషనల్ సేవ పురస్కార అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో ఆర్టీసీ క్రాస్ రోడ్డులో సిటీ కల్చర్ ఆడిటోరియం లో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వ్యవస్థాపకుడు, చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న వారిని గుర్తించి, అవార్డులు ప్రధాన చేయడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ నిరుపేదలకు తనవంతుగా మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కరోనా మహమ్మారి విపత్కర సమయంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిస్వార్థంగా, అనారోగ్యం బారిన పడినా వారికి సేవా చేసినట్లు చెప్పారు.లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను, కళ్యాణ లక్ష్మి ,రైతు బీమా , ఆసరా పెన్షన్ల విషయంలో సరియైన అవగాహన కల్పించి, వారికి లబ్ధి చేకూరేలాగా చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండల సీనియర్ నాయకులు గురుకుంట్ల కిరణ్ సేవలను గుర్తించి అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు కు ఎంపిక చేశామని చెప్పారు. ఈ మేరకు గురువారం ముఖ్య అతిథులు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి , డాక్టర్ టీవీ రామకృష్ణ, అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రొడ్యూసర్ మల్ల రమేష్ , శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్ కాసన నాయక్ ల చేతుల మీదుగా స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో అందించడం జరిగిందని తెలిపారు.అవార్డు తీసుకున్న అనంతరం తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ పతి,ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ని కలిసినట్లు కిరణ్ చెప్పారు. తనకు అవార్డు అందించిన స్ఫూర్తి సర్వీస్ సొసైటీ కి కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.